# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



బుధవారం 05, జులై 2023 | 16 పేజీలు

## భద్రాద్రి రామయ్య సేవల వెబ్‌సైట్ రూపకల్పన

**వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి**



16లో...



# పండితాపురంలో.. ఉద్రిక్తత



- బిఆర్ఎస్,కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ
- ఐదు గురికి తీవ్ర గాయాలు
- ఇరువర్గీయుల పై కేసు నమోదు
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ఏసిపి బసవరెడ్డి
- భారీ పోలీసు బందోబస్తు
- 144 సెక్షన్ విధింపు
- ప్రశాంత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఎస్సై అన్నం కిరణ్‌కుమార్

కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త: బిఆర్ఎస్,కాంగ్రెస్ వర్గీయుల మధ్య సోమవారం రాత్రి,మంగళవారం ఉదయం జరిగిన ఘర్షణలో ఐదుగురు తీవ్రంగా గాయపడిన ఘటన కామేపల్లి మండలం పండితాపురంలో చోటుచేసుకుంది. 2లో...



# పునర్ నిర్మాణం అంటే.. గడీల సంస్కృతేనా?

**-బిఆర్ఎస్‌వి మధ్య యుగపు ఆలోచనలు**

**-జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

2లో...

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ పునఃనిర్మాణం అంటే గడీల సంస్కృతినా అని సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు మూడు నెలల నుండే జిల్లా మండలాల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగానికి కూడా తెలుసని, అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేశారని అన్నారు. అయినా ప్రజాభిమానం ముందు వారి ప్రయత్నాలు విఫలం చెంది తండోపతండాలుగా ప్రజలు హాజరై సభను విజయవంతం చేశారని అన్నారు. నేడు రాష్ట్రంలో మధ్యయుగపు కాలంనాటి సంస్కృతి కనిపిస్తుందని తెలంగాణను పునర్నిర్మాణం చేస్తున్నాము అంటూ హైదరాబాద్ రాష్ట్రంలో చూసిన నిరంకుశ పాలన తిరిగి కొనసాగిస్తున్నారని విమర్శించారు.














2లో..

**ఖమ్మం నగర బీజేపీ ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్**

## ఆత్మహత్యాయత్నం

**బీజేపీ రాష్ట అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని తొలగించడంతో మనస్థాపం**




# పండితాపురంలో ఉద్రిక్తత

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలీసుల వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అనుచరులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ (పిఏసిఆర్)వర్గీయుల మధ్య రాజకీయ,పాత, కక్షలతో ఘర్షణ,దాడి జరిగింది. కత్తులు,రాళ్లతో దాడులకు పాల్పడ్డారు.దీంతో దాడిలో కాంగ్రెస్ పార్టీ వర్గీయులు మేక పోతుల మహేష్ మరో ఇరువురు,బిఆర్ఎస్‌కు చెందిన ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘర్షణ,దాడి వివరాలను పేర్కొంటూ ఇరువర్గీయులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించి ఇరువర్గీయుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ఖమ్మం రూరల్ ఏసిపి బసవరెడ్డి పండితాపురంను సందర్శించారు.ఘర్షణ,దాడికి సంబంధించిన వివరాలను అడిగితెలుసుకున్నారు.ప్రశాంత వాతావరణం నెలకొల్పుటకు గ్రామంలో సుమారు 70 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.గ్రామంలో మకాం వేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు.144 సెక్షన్ కూడా విధించారు.ఉద్రిక్త పరిస్థితులు నివారణకు,ప్రశాంత వాతావరణం నెలకొనుటకు ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై కిరణ్‌కుమార్ కోరారు.ఘర్షణ,దాడులు పునరావృత్తం అయితే కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఖమ్మం నగర బీజేపీ ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడంతో మనస్థాపానికి గురైన ఖమ్మం నగర బీజేపీ ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్ ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. సంజయ్‌ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం చాలా బాధాకరమని, ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని, ఎవరి మీదా కోపం లేదని తాను బండి సంజయ్ మీద పెంచుకున్న ప్రేమతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడు లేఖ రాశాడు.

# పున:నిర్మాణం అంటే గడీల సంస్కృతినా ?

**(మొదటి పేజీ తరువాయి..)**

దీనినే పునర్నిర్మాణం అనే భావనలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. వందల ఎకరాల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గడీల తరహా ఫామ్ హౌస్‌లను కట్టి భూ దందాలు సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ, గోదావరి జలాల నుండి ఒక్క ఆయకట్టుకు నీరు అందించిన పాపాన పోలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా అదనంగా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? అని, కాళేశ్వరం కింద బ్రాంచ్ కెనాల్, పంట కాలవలు తీశారా, బ్రాంచ్ కెనాల్స్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ లేకుండా ఎక్కడ ఏ గ్రామానికి నీరు ఇచ్చారు, అప్పనంగా అడ్డంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రచార ఆర్భాటాలతో 45 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాగ్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టు విధానాలను తప్పు పట్టిందని అన్నారు. ఒక్క ఎకరానికి నీరు ఇవ్వకుండా 80 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకుంటున్నారని అన్నారు. ఖమ్మం కు సంబంధించి ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీడిజైన్ చేసి ప్రజలకు అందించాల్సిన అవసరం ఉన్నా కూడా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ విమర్శించిన విధంగా బీజేపీకి, బీఆర్ఎస్ పార్టీ బీ టీం అనే మాట వాస్తవం అని అన్నారు. పాట్నాలో జరిగిన బిజెపి వ్యతిరేక పార్టీల కూటమిలో అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారని, హైదరాబాదులో అదే అఖిలేష్ యాదవ్‌తో కేసీఆర్ రహస్య మంతనాలు జరుపుతున్నారని, బీజేపీకి వ్యతిరేకంగా ఐక్యమవుతున్న కూటమి పక్షాలను విడదీసే ప్రయత్నం చేస్తున్నారని, తద్వారా భారతీయ జనతా పార్టీకి మేలు చేయడానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు వేసిన ప్రతి ఓటు బీజేపీకే చెందుతుందని ప్రజలు ఆలోచించాలని కోరారు. విలేకరుల సమావేశ అనంతరం ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరావు, పీసీసీ సభ్యులు కాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియెల్, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, వనం బాబు, మద్ది వీరారెడ్డి, బోనకల్ జెడ్పిటీసీ మోదుగు సుధీర్‌బాబు, మాజీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, లకావత్ సైదులునాయక్, బాలాజీ నాయక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, అంజి, బచ్చలకూరి నాగరాజు, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాపాఠశాల ఎంపికకు విద్యార్థులకు క్రీడాపోటీలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



హైదరాబాద్‌లోని హకీంపేట క్రీడాపాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలకు 4,5వ తరగతులు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దుమ్ముగూడెం విద్యాశాఖాధికారులు మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య ఈ క్రీడాపోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో 65 మంది బాలురు పాల్గొనగా 10 మంది బాలురను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. బాలికల ఎంపిక బుధవారం జరుగుతుందని ఎంఈవో సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.బీ.నాగమణి, పీడీలు హరి, సునీత, కే.జయమ్మ, ఉపాధ్యాయులు ఏ.జే.ప్రభాకర్, జయబాబు పాల్గొన్నారు.

**-నోట్ పుస్తకాల పంపిణీ**

దుమ్ముగూడెం మండలం పరిధిలోని ఎంపీయూపీఎస్, జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం అందించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 7640 నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.జే.ప్రభాకర్, ఏ.శంకర్‌రావు, బీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 2023-24వార్షిక ప్రణాళిక విడుదల

## అర్హులందరికి రుణాలు అందించాలి.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలోని అర్హులందరికి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులందరికి పంట రుణాలు, సూక్ష్మరుణాలు, గృహరుణాలు విద్యారుణాలు తదితర వ్యవసాయ సంబంధిత అన్నిరుణాలు మంజూరు చేయాలన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2838.97)కోట్ల రుణ ప్రణాళిక కు గాను 2807.10కోట్ల వివిధ రుణాలు మంజూరు చేసి 98శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. 2023-24వార్షిక రుణ ప్రణాళిక కింద ఆవిష్కరించడం జరిగిందని అందులో వ్యవసాయ వ్యవసాయేతర విద్యా గృహ సూక్ష్మ చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ ఏడాది వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం 3102.75కోట్లు కాగా అందులో పంట రుణాలు 1592.57 కోట్లు, టర్మ్ రుణాలు 531.72కోట్లు, వ్యవసాయ మౌళిక సదుపాయాలకు 116.32 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 410.71కోట్లు, ఎంఎస్ఎం కింద 297.09కోట్లు, ఇతర ప్రాధాన్యత రుణాలకు 94.49కోట్లు నాన్ ప్రీఆర్టీ సెక్టార్స్ 59.85కోట్లు కేటాయించామన్నారు. ఈసంవత్సరం కేటాయించిన రుణ ప్రణాళికను 100శాతం లక్ష్యం సాధించాలని బ్యాంకర్లకు, అధికారులకు సూచించారు. జిల్లాలో స్వయం సహాయక బృందాలకు నాబార్డు రూరల్ మార్ట్ పథకం కింద రఘునాథపల్లి, పాలకుర్తి మండలాలు ఎంపికయ్యాయన్నారు. ఆ బృందాలకు మండలానికి 6.30లక్షల చొప్పున(13లక్షలు) మంజూరు చేయడం జరిగిందన్నారు. తద్వారా మహిళా స్వయం సహాయక బృందాలు మరింత ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం తేజదీప్ బెహరా, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, డిస్ట్రిక్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీధర్, డీఆర్డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ కంట్రోలర్స్ పాల్గొన్నారు.

# హంతకులను కాపాడే ప్రయత్నం మానుకోవాలి

**బచ్చన్నపేట, ప్రభాతవార్త :**

రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను హత్య చేయించిన పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేశంను కాపాడే ప్రయత్నాన్ని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మానుకోవాలని రామకృష్ణయ్య కుమారుడు అశోక్ హితవుపలికారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి హత్యకుగురైతే ఫోన్‌లో పరామర్శించిన పొన్నాల మీ ఇంటికి వస్తా అన్నాడుకాని ఇంతవరకు వచ్చి కనీసం పరామర్శించలేదన్నారు. గ్రామసర్పంచ్ భర్త గట్టు మల్లేశం ప్రధాన నిందితుడు కావడంతో ఆయనను రిమాండ్‌కు పంపారని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి తప్పుడు సమాచారంతో పొన్నాల లక్ష్మయ్య హంతకుడు అయిన మల్లేశంను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని అవి ఇప్పటికైనా మానుకోవాలన్నారు. అదేవిధంగా తమ కుటుంబానికి సహాయం చేయాలని ఆయన కోరారు.

**రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరి రిమాండ్..:**

మండలంలోని పోచన్నపేటకు చెందిన రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బచ్చన్నపేటలో నర్మెట సీఐ నాగబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రామకృష్ణయ్యను చంపడానికి వేసిన పథకంలో కుట్ర పన్ని హత్యకు సహకారం అందించిన గోపాల్‌నగర్‌కు చెందిన పస్తం ధర్మయ్య, పస్తం జగన్నాధంలను సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరింత విచారణ జరుపుతున్నామని, నిందితులు ఎంతటి వారైనా చట్టానికి సమానమేనని తెలిపారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపిడివోలు, ఎంఆర్వోలు పంచాయతీరాజ్, ఈఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎస్‌శాంతికుమారి సూచించిన విధంగా ఐటీడీఏ ద్వారా పోడు భూముల పట్టా పంపిణీ కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని జిల్లాలో ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ధరిలో నూతన పట్టాదారుల బ్యాంకు వివరాలు సేకరించి అప్డేట్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి నెల లక్ష్యాలను నిర్దేశించుకొని సాధించాలని, ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన ఎంపిక చేసి పంపిణీ చేయాలని తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేరా ఉపాధి హామీ పథకం కింద ఫిట్టింగ్ పనులు పూర్తి చేయాలని మొక్కలు సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అరుణకుమారి, తహసీల్దార్లు, ఎంపిడివోలు, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య, అల్లూరికి ఘన నివాళి

కార్పొరేషన్, జులై 04, (ప్రభాతవార్త)

తెలంగాణా సాయుధపోరాటంలో భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన తెలంగాణా మొదటి యోధుడు దొడ్డి కొమరయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలని బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, ప్రజాసంఘాల వేదిక ఉమ్మడి జిల్లాల చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ కె.వి. కృష్ణారావుతోపాటు నాయకులు గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుంచి గుంజుకొని ప్రజలకు పంచబడిందని తెలిపారు. నైజాం రజాకర్ల సైన్యాలు పటేల్ సైన్యాలు అత్యంత క్రూరంగా నిర్బంధాన్ని కొనసాగించారని, వందలాది మంది యువతీ, యువకులను క్రూరంగా చంపి ఉద్యమాన్ని తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణిచేశారని , సాయుధ పోరాటంలో ప్రజలకు పంచబడిన భూములను పాలకులు తిగిరి భూస్వాములకు





అప్పగించారని,ఆయన సమయంలో కొమరయ్య పేద ప్రజలపక్షాన అలుపెరగని పోరాటం చేసి అమరుడయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో వల్ల సోమరాజు, బచ్చల పద్మాచారి, హనుమంతరావు, శ్రీనివాస్‌నాయక్, బత్తుల గోపాల్, ఎస్‌కె మస్తాన్, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు జయంతి

స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ప్రజలను ఒక తాటిపై తీసుకొచ్చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, ప్రజాసంఘాల వేదిక కార్యాలయంలో నిర్వహించారు. సంఘం ఉమ్మడి జిల్లాల చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దక్షిణ భారతంలో మొట్టమొదటి స్వాతంత్ర సమర యోధుడు అల్లూరినే అన్నారు. బ్రిటిష్ సైన్యాల మెడలు వంచిన వీరుడు అల్లూరి అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యొధుడు అల్లూరి అన్నారు. నేటి యువత అల్లూరి ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నారు. అల్లూరి స్ఫూర్తిని ముందు తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్ల సోమరాజు, బచ్చల పద్మాచారి, హనుమంతరావు, శ్రీనివాస్‌నాయక్, బత్తుల గోపాల్, ఎస్‌కె మస్తాన్, శ్రీనివాస్‌నాయక్, దొడ్డి శ్రీనివాస్‌రెడ్డి,దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్, గుండమాల ఆంజనేయులు, బత్తుల గోపాల, కాకుమాను రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూముల సాగు రైతుల కల సాకారం : ప్రభుత్వ విప్ రేగా

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం

గుండాల, జూన్ 4 (ప్రభాతవార్త) :

ఎన్నో యేళ్ళుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అండగా నిలబడి వారి కళలను పట్టాలు అందించి సాకారం చేసిన సిఎం కేసీఆర్‌కు ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం పోడుభూములకు పట్టాలు ఇచ్చేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పోడు భూములు సాగు చేసుకుంటున్న 4823 రైతులకు 17926 ఎకరాలకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పట్టాలు అందించారు. అనంతరం ఎంఎల్ఏ రేగా కాంతారావు మాట్లాడుతూ పోడుభూముల విషయంలో పోడు సాగుచేసుకుంటున్న రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో సిఎం కేసీఆర్ ముందున్నాడన్నారు. కేవలం పోడు పట్టాలు అందించడమే కాకుండా రైతు బంధు, రైతు భీమా వర్తింపజేసి గిరిజన రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనరైతులను గాలికి వదిలేసారని నేడు సిఎం కేసీఆర్ ముందడుగువేసి వారి కళలను సాకారం చేయడంతో రైతుల ఆనందానికి అవదులు లేవన్నారు. ఈ కార్యక్రమంతో





రాష్ట్రంలో, జిల్లాలో ఎంతో మంది గిరిజనులకు పోడు పట్టాలు అందుతున్నాయని తెలిపారు. ఈ పోడు భూములకు పట్టాల పంపిణీలో పంచాయితీరాజ్, రెవెన్యూ, అటవీశాఖ అధికార్ల కృషి ఎంతో వుందని కొనియాడారు. గిరిజనుల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు పరచడం దేశంలో ఒక్క కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు.

షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ : పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్ళకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆసరాగా నిలిచిందని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మండలంలో 27 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేసారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షీదీముబారక్, ఆసరా, త్రాగునీరు, సాగునీరు, పరిపాలనా సౌలభ్యంకొరకు కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయితీల ఏర్పాటు, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాల సరఫరా, ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, దళితబంధు, 24 గంటల విద్యుత్ సరఫరా, కంటి వెలుగు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు చేపట్టి దేశంలో తెలంగాణా రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. సిఎం కేసీఆర్ కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా పనిచేయడంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యం, సర్పంచ్ కోరం సీతారాములు, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, ఎంపిటిసి కృష్ణారావు, తాసీల్‌దార్ నాగదివ్య, ఎంపిడివో సత్యనారామణ తదితరులు పాల్గొన్నారు.

# 250 గ్రాముల గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

వైరా,జులై04,(ప్రభాతవార్త):

వైరా బస్టాండ్ సమీపంలో మధిర రోడ్డు వద్ద అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తి వద్ద ఎక్సైజ్ పోలీసు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ నిర్వహించగా 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు రూ.5వేలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొబిషనరీ ఎక్సైజ్ ఖమ్మం బృందం వైరాలోని మధిర రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మంకి చెందిన పులుసు సాకేత్ అనే వ్యక్తి భద్రాచలంలో గుర్తుతెలియని వ్యక్తుల వదనద నుంచి కొనుగోలు చేసుకొని అక్కడి నుండి వైరా బస్టాండ్‌లో దిగి మధిర రోడ్డు వైపు వెళుతుండగా పోలీసులు అనుమానస్పదంగా కనిపించిన అతని వద్ద నుండి తనిఖీ నిర్వహించగా గంజాయి దొరికింది. ఎన్‌డిపిఎస్ యాక్ట్ 1985 ప్రకారం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీలో



ముబాషిర్ అహ్మద్, కరీం, హరీష్, సుధీర్, వెంకటేశ్వర్‌రావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మఠంపల్లి : ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. న మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా ఇంటింటా బిజెపి కార్యక్రమం నిర్వహి ంచారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, విస్తారక్ తాద్వాయి నాగరామకృష్ణ, ఉప్పతల పుల్లయ్య కే ంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

## నేరాలు-దారుణాలు

### పేదల మధ్య వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది

- లయన్ ఎంజెఎఫ్ మిట్టపల్లి నరసింహారావు



తల్లాడ, జులై 04, (ప్రభాతవార్త)

పేదల మధ్య వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని లయన్ ఎంజెఎఫ్ మిట్టపల్లి నరసింహారావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తల్లాడ ఆధ్వర్యంలో మంగళవారం మిట్టపల్లి నరసింహారావు - మహాలక్ష్మి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే 18 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎప్పుడు లయన్స్ క్లబ్ ఆఫ్ తల్లాడకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. క్లబ్ కార్యదర్శి నంబూరు కనకదుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకో వాలని, పేదలందరికి నిత్యం అండగా ఉంటూ సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వెంకట నారాయణరెడ్డి, కార్యదర్శి నంబూరు కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సీతమ్మ, నరసింహారావు, లైన్స్ క్లబ్ సభ్యులు, మాజీ జిఎస్టీ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, దగ్గుల నారాయణరెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వర్లు, యాచరపవు వెంకటరెడ్డి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

### మల్టీపర్పస్ వర్కర్ల నూతన యూనియన్ ఎన్నిక



తల్లాడ, జులై 04, (ప్రభాతవార్త)

తల్లాడ మండల మల్టీపర్పస్ వర్కర్ల నూతన యూనియన్ ఎన్నిక మంగళవారం ఆమండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షులుగా ఇమ్మడి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా డి. కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొగ్గుల కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ నెల 6వ తేదీన జరగబోయే రాష్ట్ర వ్యాప్త ఎంపిడబ్ల్యూ వర్కర్ల సమస్య కోసం ఎంపిడిఓ, ఈఓఆర్‌డిలకు వినతిపత్రాలు సమర్పించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దాసరి చెన్నారావుగౌడ్ అధ్యక్షతన సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

### టీడీపీ నాయకుడు వల్లంకొండ మృతి

బోనకల్, (ప్రభాతవార్త) :



టిడిపి సీనియర్ నాయకులు వల్లంకొండ అప్పయ్య(88) తన స్వగృహమైన గోవిందాపురం(ఎల్) గ్రామంలో తుది శ్వాస విడిచారు. అప్పయ్య పార్థివదేహానికి మంగళ వారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ ఇంచార్జి, సీనియర్ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలుగుదేశం పార్టీ జెండా కప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు మామిళ్ళ నర్సింహారావు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, మామిళ్ళ కోటేశ్వరరావు, బండి శ్రీను, వివిధ పార్టీల నాయకులు కళ్యాణపు నాగేశ్వర్‌రావు, గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబు, మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, తమ్మారపు బ్రహ్మం, తమ్మారపు వెంకటేశ్వర్లు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## -భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్

భద్రాచలం, ప్రభాతవార్త:

భద్రాచలంలో గత మూడు రోజులుగా ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్ ఉత్తర్వుల ప్రకారంగా ట్రాఫిక్, టౌన్ పోలీసులు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కలిసి అన్ని రకాల వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగు ద్విచక్ర వాహనములు, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగు ద్విచక్ర వాహనములు, నెంబర్ ప్లేట్ లేకుండా స్టిక్కర్‌లు అంటించిన వాటిని, నెంబర్ సరిగా కనిపించని వాహనములు సుమారుగా 120 ద్విచక్ర వాహనాలు, బ్లాక్ పిల్మ్ కలిగి ఉన్న 30 కారులను, గూడ్స్ ట్రాన్స్పోర్ట్ వాహనాల ద్వారా ప్రయాణికులను తరలించితున్న వాహనాలను అదుపులోకి తీసుకొని అట్టి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులకు తప్పకుండా సరైన వాహన పత్రాలు, నంబర్ ప్లేట్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, మైనరులకు వాహనాలు ఇవ్వరాదని, నెంబర్ ప్లేట్ లేని వాహనములకు ఏదైనా ప్రమాదం జరిగితే గుర్తించడం కష్టమైతుంది. కావునా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నెంబర్ పెట్టుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. మరలా ట్రాఫిక్ నియమాలు ఉల్లంగిచినట్లైయితే కేసులు నమోదు చేయబడును అని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడానికి గల కారణం ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా భద్రాచలం నక్సల్ ప్రభావిత ప్రాంతం, మూడు రాష్ట్రాల సరిహద్దు కలిగిన ప్రాంతం, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతం కాబట్టి నిత్యం ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే ఈ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ పివిఎన్‌రావు, టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐ మధుప్రసాద్, ఎస్ఐ శ్రీకాంత్, ఆర్‌టిఓ తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీవో కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన పెన్షనర్‌లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై భద్రాచలం ఎస్టీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్ల కార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ఏటీవో విష్ణురావు, ఎస్‌టీవో సుభద్రలకు వినతిపత్రం సమర్పించి రాష్ట్ర ఛీఫ్ సెక్రటరికు మెమోరాండం పంపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్‌ఎల్‌వీ ప్రసాద్‌లు మాట్లాడుతూ .. ప్రతి నెల మొదటి తేదీకే పెన్షన్‌లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 2 డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 1.07.2023 నుండి ఇవ్వాల్సిన పీఆర్‌సీని అమలు చేయాలని, పీఆర్సీతో పాటు ఐఆర్‌ను ప్రకటించాలని, ప్రతి జిల్లాకు 2 వెల్‌నెస్ ఎసంటర్లు ఏర్పాటు చేసి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వాలని, కమ్యూటేషన్‌ను 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని తదితర డిమాండ్‌లను ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నాగేశ్వర రావు, కే.విజయకుమార్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, గోర్స నాగరాజు, రాంబాబు, శివప్రసాద్, పుప్పాల నరసింహారావు, జయరావు, పురుషోత్తం, అక్కయ్య, సుబ్బయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. మన్యం వీరుడు, పోరాటయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలను గడగడలాడించి ప్రాణ త్యాగం చేసిన తీరు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. దేశ భక్తి విషయంలో ప్రతి ఒక్కరు అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, అల్ప కాలిక విస్తారిక్ చిక్కం మోహిని, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, ముత్తారం రత్తయ్య, ఎడవలిన శేషగిరి రావు, కార్యదర్శి ఆలెం సమ్మయ్యకుమార్, పగడాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణంలో చోరి

## -అపహరణకు గురైన రూ.|| లక్షల విలువైన బంగారం

## -షాపు పరిశీలించిన క్లూస్ టీం

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న హనుమాన్ జ్యూయలరీ షాపులలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. మంగళవారం ఉదయం షాపు యజమాని వచ్చి పరిశీలించగా తలుపులు తీసి ఉండటాన్ని గమనించి చోరి జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో కొత్తగూడెం నుండి క్లూస్ టీం సభ్యులు క్షుణ్ణంగా తణికి చేసి అనువణువు పరిశీలింఆచరు. చోరికి పాల్పిన వ్యక్తులు వెనుక వైపు గల డోర్‌లకు గల బోల్ట్‌లను విప్పి లోపలకు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

కాటారం, జూలై 4, ప్రభాతవార్త

మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 31మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్ 2023పిలుపు మేరకు స్కూల్ బ్యాగ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, సిఆర్‌పిఎఫ్ జవాన్ మనోహర్, సర్పంచ్ గుండెపు రమేష్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, స్వచ్ఛంధ సేవా వ్యక్తులు కొట్టె సతీష్, సుమన్, బాలరాజు, తిరుపతి, రాజశేఖర్, దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సహకరించాలి

## -ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి

చిట్యాల, జూలై 4, ప్రభాతవార్త

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం జరిగింది. సమావేశానికి ముందు ఎంపిటీసీ సభ్యుల పదవి కాలం నాటుగేండ్లు పూర్తయిన సందర్భంగా ఎంపిపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ సుమన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

## -కార్ డ్రైవర్‌పై కేసు నమోదు

చిట్యాల, జూలై 4, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ షాఖాన్ తెలిపారు. రేగొండ మండలం పొనగల్లు గ్రామానికి చెందిన అల్లా సుధాకర్, లావణ్య దంపతులు ద్విచక్ర వాహనంపై చిట్యాకు వస్తుండగా చల్లగరిగ గ్రామానిక చెందిన బండి సత్యం అనే వ్యక్తి కారుతో ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈప్రమాదంలో సుధాకర్ లావణ్య దంపతులకు తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని సివిల్ అసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

# దొడ్డి కోమురయ్య వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి, జూలై04, ప్రభాతవార్త

సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 77 వర్ధంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అర్బన్ పార్టీ ఉపాద్యక్షుడు, కురుమ సంఘం జిల్లా నాయకులు కోరే సుధాకర్ నిర్వహించటం జరిగింది. తెలంగాణలోని కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి కోమురయ్య సాయుద పోరాటంలో వీరమరణం చేందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు చేపూరి ఒదెలు, నీలం రమేష్, ఇండ్ల రవి, కడారి నవీన్, ఉడుల మల్లయ్య, మల్లన్న, సామల మదుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, తోట ఒదెలు, మనోహర్ తదితరులు పాల్గోన్నారు.

# పట్టణంలో దిడ్డి కోమురయ్య వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి, జూలై04, ప్రభాతవార్త

సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 77 వర్ధంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం పార్టీ ఆద్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవనంలో నిర్వహించటం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి కోమురయ్య సాయుద పోరాటంలో వీరమరణం చేందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య, మేకల మహేందర్, రాజయ్య, శ్రీనివాసరెడ్డి, సురేష్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

జూలై 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ, జరిగే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసీ సిఐటియు నాయకులు ఆకోజు సునీల్‌కుఆమర్, ఎం.బి.నర్సా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియర్ నాయకులు గుంజా చెన్న కేశవ, కాపుల రవి, జక్కుల కృష్ణార్జునరావు, పోలిశెట్టి శ్రీనివాస్, రాయల రాము తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో కొనసాగుతున్న అరాచక పాలన

## - ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనగర్జ సభను విజయవంతం చేసాం -విలేకరులతో కాంగ్రెస్ నేతలు మువ్వా, సుధాకర్



సత్తుపల్లి, జూలై 4, ప్రభాతవార్త: ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా కొనసాగాలే తప్ప, ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా అరాచక పాలన కొనసాగిస్తుందని, దీనికి ఉదాహరణ మొన్నం ఖమ్మంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభకు ప్రజలను వెళ్లనీయకుండా ఆటంకాలు, అడ్డంకులు సృష్టించిందని, ఇలాంటి అరాచక పాలన గతంలో ఎన్నడూ చూడలేదని కాంగ్రెస్ నాయకులు, మాజీ డిసిసిబి ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, కొండూరి సుధాకర్‌లు విమర్శించారు. సత్తుపల్లి పట్టణంలోని అవణి వెంచర్‌లోగల కొండూరు సుధాకర్ నివాసం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ పార్టీలో చేరేందుకు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఈ సభకు వస్తున్న సమయంలో ఈ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు, అల్లర్లు సృష్టించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బహిరంగ సభకు వచ్చి విజయవంతం చేశారని వారు అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక, రాక్షస పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని, ఈ పాలనకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని వారు అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులుగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని నియోజకవర్గ ప్రజలు నన్ను అభిమానించి ఆదరించాలని కొండూరు సుధాకర్ కోరారు. తాను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగానని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి వచ్చానని ఈ సందర్భంగా సుధాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందనడానికి నిదర్శనం ఖమ్మం బహిరంగ సభకు ముందుగా పట్టణంలో తనపై అత్యాచారం చేస్తామని వాల్ పోస్టర్‌లు సృష్టించారని, నా భార్య కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి వెళితే అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా 3 గంటలు కూర్చోబెట్టి పంపారని ఇదేనా మహిళకు ఇచ్చే గౌరవమని, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఇదేనా అని మాజీ డీసీసీబి ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. ఈ అరాచక పాలనకు అంతం దాపురించిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజాలారాణి గణేష్, ఉడతనేని అప్పారావు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్ మందపాటి పద్మావతి జ్యోతి రవీంధర్‌రెడ్డి , మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి తదితర ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన సింగరేణి జీఎం



జీఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం పర్సనల్ శామ్యూల్ సుధాకర్, జేవీఆర్, కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు వెంకటాచారి, నర్సింహారావు, ఎస్టేట్ అధికారి థావుర్యా తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి, జూలై 4, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు నూతనంగా స్వీకరించిన తరువాత తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే సండ్రను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్, కిష్టారం ఓసీల ద్వారా జరిగే బొగ్గు ఉత్పత్తి తదితర విషయాలను ఎమ్మెల్యే సండ్రకు జీఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ 2

# సహనం కోల్పోయి పరస్పరం దాడులు,ప్రతి దాడులు

## - బిఆర్ఎస్,కాంగ్రెస్ నేతల విమర్శలు,ప్రతి విమర్శలు- పండితాపురంలో ఎన్నికల వేడి పతాక స్థాయికి

కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త: రాజకీయ చైతన్యవంతమైన, తెలంగాణ రాష్ట్రంలోనే అతి సమస్యాత్మక గ్రామమైన పండితాపురంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ నేతలు డిష్యూం...డిష్యూంకు పాల్పడ్డారు.అప్పుడే ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకోవడంతో మాటలు తూటాళ్ల పేలుతున్నాయి. విమర్శలు,ప్రతి విమర్శలతో నాయకులు రెచ్చిపోతున్నారు. కొందరు సహనం కోల్పోయి పరస్పరం దాడులు,ప్రతి దాడులకు పాల్పడుతున్నారు.ఇటీవల ఖమ్మంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం,ఉత్తేజం నెలకొంది.జన గర్జన సభ పార్టీలో సరికొత్త జోష్‌ను నింపింది.అట్టి బహిరంగ సభకు అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలువిమర్శల వర్షం కురిపిస్తున్నారు.జనగర్జన సభ అనంతరం కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అన్న అన్న చందగా మారింది.రెండు పార్టీల నాయకులు ,కార్యకర్తలుఎదురు పడితే కారాలు, మిరియాలు నూరుకునే పరిస్థితి ఏర్పడింది.ఈ నేపధ్యంలోనే పండితాపురంలో సోమవారం రాత్రి,మంగళవారం ఉదయం ఘర్షణ.దాడులకు పాల్పడ్డారు. కత్తులు,కర్రలు,రాళ్లతో దాడులకు పాల్పడ్డారు.ఈ దాడులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురికి,బిఆర్ఎస్‌కు చెందిన ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఈ గ్రామంలో జరిగాయి.ఖమ్మం సభ విజయవంతం కావడంను జీర్ణించుకోలేకనే దాడులకు అధికార పార్టీ వర్గీయులు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీకి చెందిన బాధితులు,వారి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.కాగా ప్రశాంతంగా ఉన్న పండితాపురం గ్రామంలో పొంగులేటి ప్రస్తానంతోనే ఘర్షణ,దాడులు చోటు చేసుకున్నాయని అధికార పార్టీ వర్గీయులు ఆరోపిస్తున్నారు.

# శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు:అదనపు ఎస్పి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: భారి శబ్దాల చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి భారి శబ్దాలు చేసేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసుకొని శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న 55 వాహనాలను సీజ్ చేశారు.శబ్దకాలుష్యానికి కారణమయ్యే వాహనాలకు బిగించే మెకానిక్‌లపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. శబ్దకాలుష్యానికి కారణ మయ్యే సైలెన్సర్లను బిగించి రెండవ సారి పట్టు బడి వాహనదారుల వాహనాలను సీజ్ చేస్తామన్నారు. భారి శబ్దాలను చేస్తున్న వాహనాల వల్ల గుండె జబ్బులు కలిగిన వారు, వయస్సు మీదబడిన వృద్దులు భయపడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయని చెప్పారు. కంపెని ద్వారా తక్కువ శబ్దం కలిగిన సైలెన్సర్లు స్థానంలో కొందరు ఇతర సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నాయని అన్నారు. నిబందనాల ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పి చంద్రయ్య హెచ్చరించారు.




# ఎండిఓకు జి.పి. కార్మికుల సమ్మె నోటీసు



ఎర్రుపాలెం ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ పరిసరాల, పరిశుభ్రత, పచ్చదనం కోసం పని చేయడం తప్ప నెల అంతా పని చేసిన జీతం రాదు, సంవత్సరాలు కష్టపడిన పర్మనెంట్ కాదు, ఉద్యోగన్నతి, భద్రత లేదు. కనీస వేతనం కాదు కదా సదుపాయాలు కూడా పొందుకోని దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని, ప్రభుత్వం నుంచి వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుకు ప్రభుత్వం తమ 17 రకాల సమస్యలను సానుకూలంగా ఈనెల 5వ తారీకులోపు పరిష్కరించని పక్షంలో ఆరో తారీకు నుండి రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సమ్మెలో పాల్గొననున్నట్లు సమ్మె నోటీసు అందించారు. గ్రామ పంచాయతీలకు అవార్డులు, ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతులు తేవడానికి వీరి శ్రమను దోచుకుంటున్నారని, గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన సమస్యలని పరిష్కరించకపోతే ఈనెల ఆరో తారీకు నుండి సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానం రద్దు, కారో బార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, రూ.19వేల కనీస వేతనం అమలు పరచాలని, పిఎస్, ఈఎస్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తదితర 17 సమస్యల పరిష్కారం కొరకు సమ్మెకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా కన్వీనర్ నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి సగుర్తి సంజీవరావు, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, శ్రీను, కార్మికులు రవి, శ్రీనివాసరావు, రాంబాబు, ప్రభాకర్, కృష్ణారావు, ప్రసాద్, చంటి, హరిబాబు, పటాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు రవాణాపై రైల్వే అధికారికి వినతిపత్రం



బోనకల్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ వద్ద బొగ్గు రవాణా వలన ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఖమ్మంలోని రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం మాట్లాడుతూ.. బోనకల్‌లో రైల్వే వ్యాగన్ల ద్వారా బొగ్గు దిగుమతి సమయంలో అక్కడ నుండి లారీలలో ఎగుమతి సమయంలో దుమ్ము బాగా లేవడం వలన చుట్టుపక్కల నివసించే వారికి అనారోగ్యం పాలవుతున్నారని, రైల్వే ప్లాట్ ఫామ్ బొగ్గు దుమ్ముతో నిండి ఉన్నదని, ఈ డస్ట్ వలన దివ్యాంగుల ఆశ్రమంలో ఇద్దరు పిల్లలు చనిపోయారని, బొగ్గు వ్యాగన్లను వెంటనే నిలిపివేసి మరోచోటికి తరలించాలని రైల్వే అధికారికి తెలియజేశారు. కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. త్వరలోనే ఈ బొగ్గు రవాణాన్ని బోనకల్ నుండి పందిళ్లపల్లి స్టేషన్‌కి మారుస్తామని, అప్పటివరకు దుమ్ము లేవకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు గుగులోతు పంతు, తెల్లాకుల శ్రీనివాస్, టిడిపి నాయకులు రావుట్ల సత్యం, వెంకట నరసయ్య, ఉప్పర శ్రీను, కోలకొండ పాల్గొన్నారు.




## దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఇండ్ల పట్టాల పంపిణీ

**కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఇండ్ల పట్టాల పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని, జిల్లాలో రెవెన్యూ గ్రామాల్లో భూమి అందుబాటులో ఉందని కలెక్టర్ చెప్పారు. కొత్తగూడెం (మున్సి పాలిటీ వారికి మాత్రమే), యానంబైలు (పాల్వంచ మండలం), సీతంపేట (సుజాతనగర్ మండలం) వారికి మాత్రమే అవకాశం ఉందని, స్థానికంగా నివాసం ఉంటూ, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారు నిబంధనలను అనుసరించి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు స్వీకరించబడతాయని, పూర్తి విచారణ అనంతరం అర్హులైన వారి జాబితాను, సంబంధిత మున్సి పాలిటీ, గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డుపై అంటించడం జరుగుతుందని అన్నారు.

## కొమరయ్య పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 4 - ప్రభాతవార్త:**



భూస్వామ్య దోపిడీ వ్యవస్థకు, పెత్తందారి ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని, ఆయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. 77వ వర్ధంతిని సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ... సామాన్య కుటుంబానికి చెందిన రెండు పదుల వయస్సు కూడా దాటని వయస్సులో నాటి నిజాం దురాగతాలకు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, షాహీన్, నాగయ్య, బాజాజు రవి, కారం రమేష్‌లు పాల్గొన్నారు.

## 6నుండి పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె

**పినపాక,జూలై04,ప్రభాతవార్త.**

పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల రాష్ట్ర జేఏసీ నాయకులు మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ నెల 6నుండి పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు మంగళవారం ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మెనోటీసును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ 60ప్రకారం స్వీపర్లకు నెలకు 15600రూపాయలు, కారోబార్, ఎలక్ట్రీషియన్, ఆపరేటర్,డ్రైవర్,బిల్ కలెక్టర్లకు నెలకు 19500రూపాయలు చెల్లించాలని తెలిపారు.పంచాయతీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సలహాదారు రవి,కార్మికులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని దేవునిలా చూడండి: ఎమ్మెల్యే మెచ్చా

**-కేసీఆర్ ఇంటికి పెద్దన్న**

**-ఐదు పంచాయతీల్లో పోడు భూమి పట్టాలు పంపిణీ**



**ములకలపల్లి, జూలై 4 ప్రభాతవార్త :**
కేసీఆర్‌ని అందరం దేవునిగా చూడాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పోడు భూమి పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ అన్నివిధాలుగా మనల్ని ఆదుకుంటున్న ప్రతి ఇంటికి ఒక పెద్దన్నలా వ్యవహరిస్తూ అన్ని సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదుకుంటున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు 10వేల మంది రైతులకు పోడు పట్టాలు ఇవ్వడం జరిగిందని, పోడు పట్టాలు వచ్చిన ప్రతి రైతులకు పోడు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోడు పట్టాలు వచ్చిన ప్రతిరైతుకు రైతుబంధు సాయం అందుతుందన్నారు. ఇంటి స్థలం ఉండి రేషన్‌కార్డు ఉన్న పేద కుటుంబానికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాచన్నగూడెం పంచాయతీలో 190, ముత్యాలంపాడులో 89, సీతాయిగూడెంలో 199, జగన్నాధపురంలో 360, పాతగంగారంలో 135 మందికి పోడు పట్టాలు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరిందని ఎమ్మెల్యేకి పోడు రైతులు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా గ్రామంలో గ్రామస్థులు పూలదండలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మెచ్చాను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీపీ లక్ష్మయ్య, ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, సర్పంచ్‌లు గణపతి, కుంజా నాగమణి, కారం సుధీర్, వాడే లక్ష్మి, గద్దం భవానీ, గొల్ల పెంటయ్య, ఎంపీటీసీలు మడకం విజయ, నూపా సరోజిని, సున్నం సునీత, నాయకులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, పామర్తి వెంకటేశ్వరరావు, కోమళ్ల దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, మంగపతి, కొండవీటి రాజారావు, పాలకుర్తి ప్రసాద్, తాటి ప్రవీణ్, చందర్‌రావు, బుల్లెబ్బాయి, బాబూరావు, కుంజా కృష్ణ, కుంజా రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, కృష్ణ, ఇబ్రహీం, శివనారాయణ, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొని ముగ్గురి మృతి





**చంద్రుగొండ, జూలై 4 - ప్రభాతవార్త:**
మండలంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కుంజా మన్మధరావు (18) అనే యువకుడు తన ఇంటికి సమీపంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని మంగళవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. అదే గ్రామ పంచాయతీ రేపల్లెవాడ గ్రామానికి చెందిన వివాహిత మహిళ గండారవు భారతి (30) మంగళవారం ఉదయం10 గంటలకు తన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకొని మృతి చెందింది. తన భర్తనత నరేష్, కుటుంబ సభ్యులు మృతి వివరాలు తెలిపారు. తమ దాంపత్య జీవితంలో ఎలాంటి గొడవలు లేవంటూ మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కూడా లేవని, అయినా అసలు ఉరి పెట్టుకొని చనిపోవడానికి కారణం నాకే తెలియడం లేదంటూ తెలిపారు. భారతి బంధువుల మాత్రం ఆమె మృతిపై భర్త, వారి కుటు ంబ సభ్యులపై పలు అనుమానాలు ఉన్నట్లు భారతి సోదరి సిరికొండ త్రివేణి తెలిపారు. భారతి సోదరి సిరికొండ త్రివేణితో పాటు కుంజా మన్మధరావు తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు వీరు మృతదేహాలను కొత్తగూడెం పోస్టుమార్టం కోసం తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో రేపల్లెవాడ గ్రామ పంచాయతీకి ఆనుకొని ఉన్న తుంగారం గ్రామ పంచాయతీ తుంగారం గ్రామానికి చెందిన నల్లగొప్పు కృష్ణప్రసాద్ (30) ఆర్థిక లావాదేవీలతో సోమవారం సుజాతనగర్ మండలం సింగభూపాలెం ప్రాజెక్టు వద్ద పురుగులమందు సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఏది ఏమైనా ఒకే రోజు మండలంలో ముగ్గురు వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. రేపల్లెవాడ పంచాయతీ శ్రీరాంపురం గ్రామానికి చెందిన మరొక వివాహ మహిళ ఎలుకల మందు సేవించి మృత్యువుతో పోరాడుతోంది. ఇవన్ని చూస్తే ఆ పంచాయతీల్లో ఏదైనా అరిష్టం జరిగిందేమోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## తెలంగాణలో ఆర్థిక వనరులను బీజం వేసింది టీడీపీనే : కుమార్

**చుంచుపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:**
తెలంగాణలో ఆర్థిక వనరులకు బీజం వేసింది తెలుగుదేశం పార్టీయేనని టీడీపీ నాయకుడు కనుకుంట్ల కుమార్ అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని విద్యానగర్‌కాలనీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ గడపకు వెళ్లి గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ తెలంగాణలో ఆర్థిక ఫలాలు ఉన్నాయంటే అది టీడీపీ పార్టీ చలువ అని అన్నారు. తెలంగాణలో పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు చేసి తెలంగాణ ప్రజలు స్వాతంత్రం ఇచ్చిన పార్టీ టీడీపీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, ఆనంద్, సర్వర్, తాజ్, రమేష్, నాగయ్య, రామారావు, సురేష్, సతీష్, శరత్, మహిళా నేత దుర్గ పాల్గొన్నారు.



## టూటౌన్ సీఐని కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

**కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం టూటౌన్‌లో సీఐగా విధులు నిర్వహిసునతన్న శ్రీరమేష్‌కుమార్‌ను టీబీజీకేఎస్‌నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, సకినాల సమ్మయ్య, శనిగరపు కుమార్, వెజ్జాల శ్రీనివాస్, కొమరయ్య, శివ, చిన్ని, హరి, నర్సి, రహీం, చంద్రశేఖర్, మురళి, నర్సి తదితరులు పాలొనగన్నారు.

## జననేత ఎడవల్లికి సన్మానం

**పాల్వంచ, జూలై 4 - ప్రభాతవార్త:**



జననేత, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎడవల్లిని సన్మానించారు. శాలువకప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొప్పుల రమేష్; శనగ లక్ష్మణ్, పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, ఏరిశాల రమేష్‌లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ

**- గ్రామాల్లో నెలకొన్న పండుగ వాతావరణం**

**- పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా**

*పాల్వంచ, జూలై 4 - ప్రభాతవార్త:*



అట్టహాసంగా గిరిజన పుత్రుల కేరింతల మధ్య కన్నుల పండువగా వెయ్యి మంది పోడు దారులకు పోడు పట్టాలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతమైన ఉల్వనూరు గ్రామం గులాబీమయం అయింది. పండుగ వాతావరణం సంతరించుకుంది. దారి పొడవునా ఎమ్మెల్యే వనమాకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. పోడు రైతుల కలలు నెరవేరడంతో ఆనందంగా ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారమే పోడు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. పోడు పట్టా పొందిన ప్రతీ రైతుకు వెంటనే రైతుబంధు, రైతుబీమా కల్పిస్తామని, ఆదివాసీలు గిరిజన పుత్రుల ఆరాధ్య దైవం సీఎం కేసీఆర్, వారి గుండల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా గెలిపించుకొని ఆయన రుణం తీర్చుకుందామని, పోడు పట్టాలతో ప్రతిపక్షాల నోట్లో వెలక్కాయ పడిందని అన్నారు. ప్రతిపక్షాల మాటలకు బీఆర్ఎస్ పార్టీ చేతలతో చేసి చూపిస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలనచడం ఎవరి తరం కాదని, బీఆర్ఎస్ సర్కార్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని, పోడు రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశామని, చివరకు పోడు రైతుల గురించి గిరిజనుల గురించి నాపై కేసులు కూడా పెట్టారని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని, మూడు వేల కోట్లతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతిలతో పట్టణాల పల్లెల రూపు రేఖలే మార్చాయని, ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవకే అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎంపీడీవో అప్పారావు, ఎంపీటీసీలు వీరయ్య, ఉంద్రాతి రవి, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కాల్వ భాస్కర్‌రావు, కనగాల బాలకృష్ణ, కాల్వ ప్రకాశరావు, మేడిద సంతోష్‌గౌడ్, దాసరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోషయ్య జయంతి

*మంచుపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:*



మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని వాసవీ సూపర్‌మార్కెట్ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశనఉయలు పెద్దలు కొణిజేటి రోశయ్య మన ఆర్యవైశ్యుల ఆణిముత్యం అని అన్నారు. మన తెలుగు రాష్ట్రాలకు ఎనలేని సేవ చేశారని, మన ఆర్యవైశ్యులు గర్వించే విధంగా అనేక సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా, ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, చకిలం సురేష్, గరిణే వెంకటేశ్వరరావు, కొందూరు సాయి, కొండా వెంకటేశ్వరరావు, వందనపు వీరభద్రం, గ్రంధి రమేష్, నాగేశ్వరరావు, దాచేపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి

**- కార్మిక సంఘాల జేపీసీ నాయకులు**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 4 - ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని, ఈ సమ్మెకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ నాయకులు కోరారు. ఈ నెల 6 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మె ప్రచార వాల్ పోస్టర్లను స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరి భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులతో ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటోందని, అరకొర వేతనాలు చెల్లిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని, కార్మికులకు పనిభద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వాసిరెడ్డి మురళి, ఏజే రమేష్, డి.ప్రసాద్, సలీం, యూసుఫ్, దుంపల అమర్‌నాథ్, రామచంద్రుని కిషోర్‌బాబు, నసరికొండ నాగేశ్వరరావు, సత్యనారాయణ, సలీం, జాడి సురేష్, గద్దల మహేష్‌లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ఆర్‌బీఐ క్విజ్

*కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:*

విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. గత నెల 27వ తేదీన జరిగిన మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన ప్రథమ స్థానంలో నిలిచిన వారికి జిల్లాస్థాయిలో స్థానిక ఆనందఖని హైస్కూల్‌లో ఈపోటీలు జరిగాయి. మణుగూరు పాఠశాలకు చెందిన విద్యార్థినులు దీక్షిత, అమూల్య ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరితో పాటు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ఆర్‌బీఐ అధికారి వైభవ్ వ్యాస్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, ఎస్‌బీఐ ఆర్ఎం రాజబాబు,



## కొత్తగూడానికి ఆర్చరీ శిక్షణా కేంద్రం మంజూరు

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 4 - ప్రభాతవార్త:*

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లాకు ఖేలో ఇండియా సెంటర్ ఆర్చరీ శిక్షణ కేంద్రం మంజూరు చేసినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి టి.సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారిచే ఇది మంజూరైందని, పాల్వంచలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న పాల్వంచ స్టేడియంలో ఈ సెంటర్ నిర్వహణ జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు వయస్సు, విద్యార్హతతో సంబంధం లేకుండా నేరుగా తమ కార్యాలయానికి వచ్చి ధరఖాస్తులు చేసుకోవాలని , ఈ నెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు.

## రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన రౌడీ షీటర్ అరెస్టు

*పాల్వంచ క్రైం, జూలై 4 - ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుంచి పాల్వంచ వెంగళరావు కాలనీలో ప్రభుత్వ భూమిలో స్థానిక ప్రజలకు రౌడీ షీటర్ వానపాకుల రాంబాబు మాయమాటలు చెప్పి అందులో అక్రమంగా ప్రవేశించి గుడిసెలు వేయించాడు. ఈ విషయం తెలుసుకొని వాటిని తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారలును అడ్డగించి వారి విధులకు ఆటంకం కలిగించిన రౌడీషీటర్‌పై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేశారు. రౌడీషీటర్ రాంబాబుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా రెండు నేరాల కంటే ఎక్కువ చేసినా రౌడీషీట్‌లు ఓపెన్ చేస్తామని, ఎవరైనా రౌడీ షీటర్లు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్ట రీత్యా చర్యలు తీసుకొని పీడీ యాక్టులు నమోదు చేస్తామని పాల్వంచ పోలీసులు హెచ్చరించారు.

## బీజేపీ రాష్ట్ర చీఫ్‌గా కిషన్‌రెడ్డి ఎంపిక పట్ల హర్షం

*మంచుపల్లి, జూలై 4 - ప్రభాతవార్త:*



తెలంగాణలో కిషన్‌రెడ్డి ఎంతో సమర్ధవంతమైన నాయకత్వ లక్షణాలు ఉన్న నేత అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగా కిరణ్ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు రంగాకిరణ్ హర్షం ప్రకటించారు. కిషన్‌రెడ్డి రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోసికింద్రాబాద్ నుంచి గెలిచి నరేంద్రమోడీ క్యాబినేట్‌లో కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారని, 2021లో క్యాబినేట్ విస్తరణలో భాగంగా కేంద్రమంత్రిగా నియమితులయ్యారని వివరించారు. తాజాగా రాష్ట్ర అధ్యక్షుడిగా మరోసారి బాధ్యతలు అధిష్టానం పెట్టడం శుభపరిణామం అని రంగాకిరణ్ అన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలి

**- ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్**

*కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:*



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, అందరికీ కోలిండియా మాదిరిగా రోజువారి వేతనం రూ.950 చెల్లించాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవన నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక బంగ్లోస్ ఏరియాలోని సింగరేని కోల్‌మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కేంద్ర కనీస వేతనాల చైర్మన్ గోవర్ధన్‌ని పిలిపించి సింగరేణి కార్మికులకు న్యాయమైన కనీస వేతనం చెల్లించే విధంగా బీఎంఎస్ పోరాటం చేసిందని, కార్మికులకు గుర్తు చేశారు. సింగరేణి సంస్థ సాధిస్తున్నటువంటి లాభాల్లో, ప్రగతిలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికఉల జీతం పెంచే విషయంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ స్కూల్‌కు 15మంది విద్యార్థులు ఎంపిక

<u>*అశ్వాపురం,జులై04,ప్రభాతవార్త.*</u>



జిల్లా స్థాయి స్పోర్ట్ స్కూల్ సెలక్షన్స్ కు మంగళవారం నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలవ్యాప్తంగా 4మరియు 5వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో 15మంది విద్యార్థులు ఎంపికైనారు. వారిలో నలుగురు అమ్మాయిలు, 11మంది అబ్బాయిలు వున్నారు. ఈ నెల 9న జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను, ఈ నెల 24న రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపుతారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు 9ఈవెంట్స్ లో పీఈటీలు భద్రు, వేదకుమారి, జ్యోతి పోటీ పరీక్షలు నిర్వహించారు.

## ఈ నెల 6నుండి పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె

**-మండలంలోని 24మంది సర్పంచ్‌లకు నోటీసులు అందజేసిన కార్మికులు**

<u>*అశ్వాపురం,జులై04,ప్రభాతవార్త.*</u>



పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్రకమిటి పిలుపుమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఈ నెల 6నుండి నిరవధిక సమ్మె చేపడతామని మండలంలోని 24మంది సర్పంచులకు మంగళవారం పంచాయతీ కార్మికులు నోటీసులు అందజేశారు. అందులో ప్రధానంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, జీఓ నెంబర్ 60ప్రకారం కార్మికులకు నెలకు 15600రూపాయలు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500రూపాయలు చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుడికి 10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి, మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఈపీఎఫ్, ప్రమాదబీమా వర్తింపజేయాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణికి వినతిపత్రం అందజేసినవారిలో గుమస్తా యెడెల్లి శ్రీను, కార్మికులు మల్లయ్య, వెంకన్న, సమ్మయ్య, పద్మ, రమణ వున్నారు.

## నర్సరీల నుండి మొక్కలు అందజేస్తాం

<u>*పినపాక,జులై04,ప్రభాతవార్త.*</u>



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం మండలంలోని 23 పంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీలలో పెంచిన పలురకాల పూలు, పండ్ల మొక్కలను ఆయా పంచాయతీలలోని ప్రతి ఇంటికి అందజేస్తామని తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణలో పెంచుకోవడానికి మామిడి, నిమ్మ, నారింజ, జామ, నేరేడు రకాల పండ్ల మొక్కలు గులాబి, మందార లాంటి పూలమొక్కలను అందజేసా_తమన్నారు. మొక్కలను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బందితో ఇంటింటికి అందజేస్తారని తెలిపారు. ప్రతిరోజు పంచాయతీలలో పారిశుధ్యపనులు నిర్వహించేలా చర్యలు చేపట్టామని, తడి-పొడి చెత్తలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

## పోడు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్

**- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గిరిజన ప్రజాప్రతినిధులు**

<u>*జూలూరుపాడు, జూలై 4 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని పోడు రైతులకు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో మంళవారం నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌లు పాల్గొని రైతులకు పోడు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఎంతో కాలంగా కష్టనష్టాలతో చేసుకున్న పోడు వ్యవసాయ భూమిని చట్టపరం చేసి వారికి భూమి పట్టాలు అందించి, రైతుల ముఖంలో చిరునవ్వును బహుమతిగా స్వీకరించిన సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరి తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గిరిజన ప్రజా ప్రతినిధులు, పోడు రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ జిల్లానాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ నగర్‌లో గంజాయి కలకలం

**- పట్టుకున్న కాలనీవాసులు...**
**పారిపోయిన ఇద్దరు యువకులు**
**- పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు**
**- గంజాయి అక్రమ రవాణాను అరికడతాం: ఎస్సై నరేష్**

<u>*పాల్వంచ క్రైం, జూలై 4 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ నగర్‌లో మంగళవారం గంజాయి కలకలం సృష్టించింది. గుర్తు తెలియని ఇద్దరు యువకులు పాల్వంచలోని తెలంగాణ నగర్ సమీపంలోని కొత్తగా నిర్మాణమైన స్మశాన వాటిక దగ్గరకు గంజాయి తీసుకొని తిరుగుతుండగా స్థానిక ప్రజలు అనుమానం వచ్చి వారిని పట్టుకున్నారు. విచారించడంతో అసలు విషయం బయటికి వచ్చింది. భయభ్రాంతులైన సదరు యువకులు తమ వెంట తెచ్చుకున్న గంజాయి



ప్యాకెట్లను అక్కడే వదిలేసి పారిపోయారు. ఆ గంజాయిని స్థానిక పోలీసులు స్వాధీన పర్చుకున్నారు. పాల్వంచలో కొందరు యువకులు అక్రమ సంపాదనకు అలవాటు పడి గంజాయి సరఫరా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు అయిన ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ చాలా దగ్గరగా ఉండటంతో ఈ గంజాయి రవాణా సులువగా అవుతోంది. పాల్వంచలోని కొందరు యువకులు ఇప్పటికే పలుమార్లు గంజాయి రవాణాలో పలు ప్రాంతాల్లో దొరకడంతో అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ డబ్బుల కోసం పదే పదే గంజాయి రవాణా చేస్తున్నట్లు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మరీ ముఖ్యంగా 15 సంవత్సరాల చిన్నారులకు కూడా ఈ వ్యసనానికి అలవాటు అవుతున్నారని, పాల్వంచలో గంజాయి రవాణా విపరీతంగా పెరిగి పోయిందని, ఇప్పటికైనా గంజాయి రవాణా చేస్తూ యువకులు జీవితాలు ఆగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- గంజాయి అక్రమ రవాణాను అరికడతాం: ఎస్సై నరేష్**

గంజాయికి సంబంధించిన ఎటువంటి వివరాలు ఉన్న తమ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికైన పట్టణంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాం. పాల్వంచలో గంజాయి రవాణా జరగకుండా చూస్తున్నాం. తాజాగా జరిగిన సంఘటనపై స్థానికులు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నాం. గంజాయి ప్యాకెట్లను స్వాధీన పర్చుకున్నాం. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తున్నాం. అసలు ఆ యువకులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు... ఎక్కడికి గంజాయిని తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నాం.



## ఎమ్మెల్యే పొదెంను కలిసిన మండల నాయకులు

<u>*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*</u>

భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను బుధవారం బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. భద్రాచలంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన నాయకులు ఆయనను శాలువతో సత్కారించి శ్రీ సీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన




మండలంలో పార్టీ అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పిసిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, వార్డు సభ్యులు దేగల దర్మయ్య, నాయకులు వెంకట నారాయణ, రత్నారెడ్డి, మహ్మద్ ఖాన్, నాగిరెడ్డి, చారి, రాజు, ప్రభాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## నర్సాపురం ఉపాధ్యాయుడికి డాక్టరేట్ అవార్డు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ఎస్.ఎస్.ఏ.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాంపల్లి మధుసూదనరావు అనే ఉపాధ్యాయుడికి ఉస్మానియా విశ్వవిద్యాలయం హైద్రాబాద్ వారిచే డాక్టరేట్ అవార్డును అందుకున్నాడు. డాక్టర్ రేఖశర్మ రిటైర్డ్ ప్రిన్సిపల్ వివేకవర్ధిని హైద్రాబాద్ మార్గనిర్దేశంలో అంతిమ్‌దోదశక్ కీ హిందీ కహానియో మే సమాజ్ వాది యదార్థవాద్ అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంధాన్ని సమర్పించినందుకు విశ్వవిద్యాలయం నిర్వహించిన మౌకిక పరీక్ష అనంతరం మధుసూదన్‌రావుకు డాక్టరేట్ ప్రధానం చేస్తూ పరీక్ష విధానం ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వవిద్యాలయ హిందీ విభాగ అధిపతి డా.మాయాదేవీ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ డా.సంగీత, నర్సాపురం పాఠశాల హెచ్.ఎం. కే.విజయకాంతారావు, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు దుమ్ముగూడెం మండల విద్యాధికారి సమ్మయ్య, పాఠశాల విద్యాకమిటీ మధుసూదన్‌రావును అభినందించింది.

## ఘనంగా వంగవీటి రంగా జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వంగవీటి రంగ 76వ జన్మదిన వేడుకలు మంగళవారం రంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రంగా అభిమానులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. వంగవీటి రంగా బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్యదైవమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెల్లా శేఖర్, చింతా సత్యనారాయణ, నరేంద్ర, సాయి, ఎన్.శేఖర్, కెల్లా అశోక్, చిరుసాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం వాస్తవ్యులు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పరుకు నర్సింహారావు, సత్య దంపతులు వారి కుమారులు, ధనుష్, రోహిత్ ముకేష్, రోహిత్ మురళి ఇచ్చిన నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన,



పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఏపీజీవీబీ బ్యాంకుకు వాటర్ డిస్పెన్సర్ యూనిట్ అందజేసిన దానూరి శ్రీనివాస్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ దళిత జర్నలిస్టు



ఫక్షరం మండల అధ్యక్షులు దానూరి శ్రీనివాస్ ఏపీజీవీబీ బ్యాంకుకు రూ.8,500 విలువ గల వాటర్ డిస్పెన్సర్ యూనిట్ మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ పాల్గొన్నారు. అనంతరం బ్యాంకు సిబ్బందితో కలిసి యూనిట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు నీటి వసతి కల్పించాలని మంచి ఆలోచనతో యూనిట్ అందజేయడం జరిగిందని అన్నారు. బ్యాంకుకు వచ్చే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి కార్యక్రమం నిర్వహించిన దానూరి శ్రీనివాస్‌ను బ్యాంకు మేనేజర్ రాచబంటి నరేష్, క్యాషియర్ పడాల నాగరాజు, బ్యాంకు సిబ్బంది సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## 6న ఎంఆర్‌పీఎస్ సన్నాహాక సదస్సు

చర్ల ప్రభాతవార్త:

ఎంఆర్‌పీఎస్ సన్నాహక సదస్సు గాంధీ బొమ్మ సెంటర్ పాత చర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, అలాగే ఎంఆర్‌పీఎస్ ఉద్యమ అభిమానులు అన్ని వర్గాల్లోని ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వానిస్తూమని, ఈ సన్నాహక సదస్సుకు ఎంఆర్‌పీఎస్ అధినేత మహాజన ప్రజా గొంతుక మంద కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొంటారని, కావున ఎంఆర్‌పీఎస్ అనుబధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జూలై 6న మధ్యాహ్నం 2 గంటలకు సన్నాహక సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని చర్ల మండల ఎంఆర్‌పీఎస్ కమిటీ కోరారు.

## ముత్యాలమ్మ వారి సేవలో మేయర్ నీరజ, సుడాచైర్మన్ విజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభత్ టాకీస్ సెంటర్ ముత్యాలమ్మ అమ్మవారి ప్రతిష్ట జరిగి 41వ రోజు మంగళవారం ఆషాడ బహుళ పాడ్యమి సందర్భంగా అమ్మవారికి విశేషంగా అబిషేకములు, పొంగల్లు సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మాం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు పాల్గొని పాలాభిషేకం చేశారు. ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, ఖమ్మం నగర ప్రజలపై అమ్మవారి చూపు చల్లగా చూడాలని కోరారు. వారితోపాటు కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఏఆర్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన నర్సయ్య

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఏఆర్ ఏసీపీగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లాకు బదిలీపై వచ్చిన ఎన్.నర్సయ్య మంగళవారం ఏఆర్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

**-క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నరేష్**

ఖమ్మం క్లూస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.నరేష్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది హైదరాబాదులో రిపోర్ట్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీలో పాల్గొన్న మేయర్ నీరజ



ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 9వ విడత హారతహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 26వ డివిజన్ సుగ్గుల వారి తోట నందు నగర మేయర్ పూనుకొల్లు నీరజ చేతులమీదుగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి నుండి అన్ని డివిజన్‌లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు ,ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రం

*మణుగూరు రూరల్,.జూలై 04 (ప్రభాతవార్త):*



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని లయన్స్ అధ్యక్షులు గాజుల పూర్ణచంద్రరావు ప్రారంభించారు. టైలరింగ్ శిక్షకురాలు సౌజన్యకు కుట్టు మిషన్‌ను అధ్యక్షులు పూర్ణచంద్రరావు తన సొంత డబ్బు ౹ంతో వితరణగా అందజేశారు. కమలాపురంలోని నిరుద్యోగ యువతులు సంవత్సరం పాటు నిర్వహించే ఉచిత శిక్షణను వినియోగించుకొని ఉపాధి పొందాలన్నారు. లయన్ షేక్ మీరా హుస్సేన్,అడబాల నాగేశ్వరరావు, నాగేష్,శ్రీనివాసరావు,భూక్యా ప్రసాద్,శ్రీదేవి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీరు లేక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవస్థలు

**-మన ఊరు మనబడి విడుదలైన రూ.29లక్షల 44వేలు ఏమాయే**

**-సింగరేణి సిఎస్ఆర్ నిధులు రూ.50లక్షలు విద్యార్థుల దాహార్తిని తీర్చేవేనా**

**-సామాజిక కార్యకర్త,లాయర్ కర్నే రవి**

*మణుగూరు రూరల్,.జూలై 04 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నా..సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని,మన ఊరు మనబడి క్రింద విడుదలైన రూ.29 లక్షల 44వేలు ఏమయ్యాయని సామాజిక కార్యకర్త,అడ్వకేట్ కర్నే రవి ఆవేదన వ్యక్తం చేశారు. పేరుగొప్ప ఊరు దిబ్బ అనే సామెతగా మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరిగా సరిపోతుందన్నారు. ఎన్నో లక్షల రూపాయలు మంజూరైన విద్యార్థులు తాగునీరు కోసం రోడ్డు దాటి పాఠశాలకు దూరంగా ఉన్న వేరే ప్రాంతం నుండి నీరు తెచ్చుకొని తాగడం బాధకరమన్నారు. సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుండి సుమారు రూ.50లక్షలు మంజూరు అయిన 570మంది విద్యార్థుల దాహార్తిని తీర్చలేదన్నారు. పాఠశాల ముందే తెలంగాణ విప్, రేగాకాంతారావు ఆఫీస్ ఉన్న విద్యార్థుల అవస్థలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థుల దహార్తిని తీర్చాలని కోరుతున్నారు.



## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 :*

బ్రిటీష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు మణుగూరు పట్టణంలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మణుగూరు సీఐ ముత్యం రమేష్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాలను తెంచడానికి ప్రాణాలర్పించిన భారత విప్లవవీరుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరని అన్నారు. మన్యంలో గిరిజనులను ఏకం చేసి ఏనాటికీ మరిచిపోలేని మహా ఉద్యమాన్ని



నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్షత్రియ సేవా సమితి సభ్యులు బీవీఎస్ రాజు, బీఎస్ రాజు, బీ.నవీన్‌బాబు, విజయకుమార్‌రాజు, నానిబాబు, చక్రవర్తిరాజు, ఎంకెఎం రాజు, రవిశేఖర్‌వర్మ, లయన్ క్లబ్ సభ్యులు పిల్లారిశెట్టి హరిబాబు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, అడబాల నాగేశ్వరరావు, దండారాధాకృష్ణ, గంటా రాధ, తారా ప్రసాద్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బాలవెలుగు విద్యార్థులకు దుస్తులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 :*



మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా మణుగూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంతోష్‌నగర్ గ్రామంలోని బాలవెగులు పాఠశాల విద్యార్థులకు దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు విశ్వనాథ గుప్తా, దోనపాటి నాగేశ్వరరావు, శేషుబాబు, నాగరత్నమణి, బండారు నర్సింహారావు, హిందుమతి, కృష్ణమూర్తి, స్వరాజ్యం, శ్రీరాం, స్వర్ణలత, మానస, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ నిర్మాణ పనులు పరిశీలించిన జడ్పీటీసీ పోశం నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 :*



మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణ పనులను మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు మంగళవారం పరిశీలించారు. ప్రధానంగా కిచెన్, డైనింగ్ హాల్‌తోపాటు రెసిడెన్షియల్ రూమ్స్, టయిలెట్స్ వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జి.కోటేశ్వరరావు, జావీద్‌పాషా, ఆర్.వెంకటరెడ్డి, బొలిశెట్టి నవీన్, తాతా రమణ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పటల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లించాలి

**-ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 :*



మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పటల్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 42 మంది కాంట్రాక్టు వర్కర్లకు 2022 ఫిబ్రవరి నుండి నవంబర్ వరకు 10 నెలల వేతనాలు చెల్లించలేదన్నారు. వర్కర్లు ప్రతి నెల వేతనాలు చెల్లించాలని కోరుతున్నప్పటికీ ఈ నెల ఇస్తాం.. వచ్చే నెల ఇస్తాం అంటూ మభ్యపెడుతున్నారన్నారు. 10 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, కాంట్రాక్ట్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవకారులపై పెట్టిన కుట్ర కేసు ఉపా ఎత్తివేయాలి

**మణుగూరు పట్టణంలో న్యూడెమోక్రసీ ప్రజా సంఘాల ప్రదర్శన**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 :*

విప్లవకారులపై పెట్టిన తాడ్వాయి కుట్ర కేసు ఉపాను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయం నుండి సురక్షా బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడారు. ములుగు జిల్లా తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో 19 ఆగస్టు




2022న కేసీఆర్ ప్రభుత్వంలో అత్యుత్సా హంతో పోలీసులు పీవోడబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ సంధ్యతోపాటు మరో 146 మందిపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇది అన్యాయం అని చనిపోయిన వారి పేర్లు కూడా ఉన్నాయని అన్నారు. కామ్రేడ్ సంధ్య మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఈ కేసు ఎత్తివేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మీ, మిడిదొడ్ల నాగేశ్వరరావు, చింటు, నర్సింహారావు, కుదురుపాక లక్ష్మీ, తెల్లం సునిత, కుర్సం సుజాత, పర్శిక వెంకటరమణ, కొడెం రాధ, బండ్ల కమల, ధనలక్ష్మీ, మణి, దుర్గంప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితోనే రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణ : గుమ్మడి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అందించిన పోరాట స్ఫూర్తి 1969 ఉద్యమాలకు నిన్నటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణ అయిందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ప్రజాపంథా నాయకుడు అజ్మీర బిచ్చ అన్నారు. దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు పట్టణం, మండలంలోని కొమరారం గ్రామాల్లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని జరిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి, భుక్తి దేశ విముక్తి ధ్యేయంగా కొనసాగిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో



పది లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుంచి గుంజుకొని ప్రజలకు విప్లవపార్టీ నాయకత్వాన పంచబడిందని తెలిపారు. నైజాం రజాకర్ల సైన్యాలు పటేల్ సైన్యాలు అత్యంత క్రూరంగా నిర్బంధాన్ని కొనసాగించారని, వందలాది మంది యువతి, యువకులను క్రూరంగా చంపి ఉద్యమాన్ని తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణిచేశారని తెలిపారు. సాయుధ పోరాటంలో ప్రజలకు పంచబడిన భూములను పాలకులు తిరిగి భూస్వాములకు అప్పగించారని, ఆ భూస్వాములే నేటి కార్పోరేట్ అధిపతులుగా పెట్టుబడిదారులుగా మారారని వారికి మోదీ, కేసీఆర్ ప్రభుత్వాలు గొడుగుపడుతున్నాయని తెలిపారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ పోడు భూములకు పట్టాలిస్తామని ఊరిస్తూ వచ్చారని, 12.50 లక్షల ఎకరాలకు రావాల్సిన పట్టాలను నాలుగు లక్షలకు కుదించారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాల భూములకు పట్టాలివ్వాల్సి ఉండగా, 50 వేల ఎకరాలకు మాత్రమే పట్టాలివ్వాల్సి ఇచ్చారని ఇది ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులను తడిగుడ్డలతో గొంతు కోసినట్లని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు నాయిని రాజు, యాకూబ్‌షావలి, ఆర్‌ఎస్సీ బోస్, అజయ్, యదళ్లపల్లి సావిత్రి, వాంకుడోత్ శంకర్, దేవాలు పాల్గొన్నారు.

## మోదీ, కేసీఆర్ ఫాసిస్ట్ విధానాలపై యువత ఉద్యమించాలి : మధు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

దేశంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ఫాసిస్ట్ విధానాలతో నిరంకుశంగా, నియంతృత్వంగా, పాశవికంగా పాలన కొనసాగిస్తూ కార్పోరేట్‌కు రెడ్ కార్పెట్ పరుస్తూ ప్రజా సంక్షేమాన్ని ఆదాని, అంబానీలకు తాకట్టు పెట్టారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. ఇల్లందులో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ముందుగా కోర్టు సెంటర్ నుంచి బస్టాండ్, ఆంబజార్, ప్రభుత్వ ఆస్పత్రి వరకు వేలాది మంది యువకులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. పగడాల వెంకన్న ప్రాంగణం (ప్రభుత్వ ఆస్పత్రి) గ్రౌండ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని అడవుల్లో హరితహారం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అడవులు విధ్వంసం సృష్టిస్తుందని, సింగరేణిని తాకట్టు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ విధానాలను యువత ఖండించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల గడిచినా నేటికి నిరుద్యోగ





సమస్యను పరిష్కరించడంలో, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నోటిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను గోసపెడుతున్నారని అన్నారు. ఇచ్చిన నోటిఫికేషన్‌లకు పేపర్ రూపకల్పన జరగకముందే లీకేజ్‌లకు పాల్పడుతున్నారని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీలు నీటి బుడగలుగానే మారాయని మండిపడ్డారు. ప్రజా ఉద్యమకారులపై నల్లచట్టాలను ప్రయోగించి నిత్య నిర్బంధం కొనసాగిస్తుందని అన్నారు. హరితహారం పేరిట తరతరాలుగా సాగుచేస్తున్న పోడు భూములను బలవంతంగా లాక్కుంటున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హిందూ మతోన్మాదంతో పాలన సాగిస్తూ ప్రజలను, యువతను మభ్యపెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్‌కు కట్టబెడుతున్నారని అన్నారు. నూతన చట్టాలను కార్పోరేట్‌కు అనుకూలంగా తీసుకొస్తున్నారని తెలిపారు. మోదీ, కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమిస్తేనే సమాజంలో దోపిడి, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్, పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణోదయ నాగన్న, దాను, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మహేష్, ఎన్డీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, కోలా లక్ష్మీనారాయణ, కునుకుంట్ల సైదులు, చింత నర్సింహారావు, పర్శిక రవి, గొర్రెపాటి రమేష్, పాపయ్య, డి.రవి, గణేష్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ గ్రామ పంచాయతీలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి ఖమ్మం వెళ్లే రోడ్డులోని లలితాపురం వరకు నిర్మించబోయే ప్రాంతాన్ని మంగళవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరిశీలిం చారు. కరెంట్ ఆఫీస్ నుంచి లలితాపురం వరకు డీఎంఎఫ్‌టి ద్వారా రూ.10 కోట్లు నిధులతో నాలుగు రోడ్ల విస్తరణతో పాటు, సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్, సైడ్ డ్రైన్ పనులు చేపట్టనున్నారు. ఆర్అండ్‌బి సీఈ మోహన్ నాయక్, ఎస్ఈ బి.లక్ష్మణ్, ఈఈ బానోత్ భీమ్లా, డీఈ వెంకటేశ్వరరావు, ఏఈలు



రాంబాబు, మోతీలాల్‌లు ఎమ్మెల్యేకు పనులు ఎంతవరకు విస్తరిస్తారు, విస్తరిస్తే ఏవిధంగా ఉంటుంది అనేవి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తేనీటి విందు ఇచ్చి, సీఈ మోహన్‌నాయక్‌ను ఎమ్మెల్యే దంపతులు బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్‌లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతుబంధు సమన్వయకర్త పులిగండ్ల మాధవరావు, ఇల్లెందు మండల పరిషత్ వైస్ ఎంపీపీ ప్రమోద్‌కుమార్, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మండల ఇన్‌చార్జి యలమద్ది రవి, ఘాజీ, రైతు సంఘం సభ్యులు పూనెం కమలమ్మ, సుభాష్‌నగర్ వార్డు సభ్యులు ఆళ్ల నాగేశ్వరరావు, ఇందిరానగర్ వార్డు సభ్యుడు నీలం రాజశేఖర్, నాయకులు పీవీ కృష్ణారావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, పొందూరి లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు ఎస్‌బీఐ అవగాహన

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇల్లెందు బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌బీఐ బ్రాంచి చీఫ్ మేనేజర్ పి.సి.ప్రధాన్ మాట్లాడుతూ జనరల్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాదబీమా, కార్పోరేట్ శాలరీ ప్యాకేజ్, మ్యూచువల్ ఫండ్స్, ఇతర పథకాలు, ప్రయోజనాలపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పథకాలకు సంబంధించిన వివిధ రకాల సందేహాలను నివృత్తి



చేశారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, ఎస్ఈ పర్చేజ్ దిలీప్‌కుమార్, డీవైపీఎం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగులకు ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకులో ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగులకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉన్న విధంగానే యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో కూడా ఎకౌంట్ కలిగిన వారికి ఉచిత బీమా సౌకర్యం ఉంటుందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమం కొరకు ఇంతకు ముందే ఎస్‌బీఐ ద్వారా కార్పోరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమా కింద రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు బ్యాంకు ఇచ్చే విధంగా ఒప్పందం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జీతపు ఖాతా కలిగిన ఉద్యోగులు తమ ఖాతాను యూనియన్ సూపర్ శాలరీ అకౌంట్ స్కీం కింద మార్పుకున్నట్లైతే రూ.2 నుంచి రూ.40 లక్షల వరకు ప్రమాద బీమా వర్తించే విధంగా సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకుందని వివరించారు. శాలరీ ఎకౌంట్‌ను సూపర్ శాలరీ ఎకౌంట్ స్కీం కిందకు మార్చుకొని ప్రమాద బీమా సౌకర్యం పొందాలని జీఎం సూచించారు.

## బీసీ హాస్టల్‌లో వైద్య పరీక్షలు



టేకులపల్లి, ప్రభాతవార్త:

కల్లా సికెల్ సెల్ వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో భాగంగా మంగళవారం టేకులపల్లిలోని జ్యోతిభాపూలే బాలుర బీసీ హాస్టల్‌లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది 3టీంలతో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జన్యులోపముగా వచ్చే ఈ వ్యాధి లక్షణాల పై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, వార్డెన్ సురేష్, ఏఎన్ఎంలు వరంగిణీ, వెంకటరమణ, అరుణాదేవి, అరుణకుమారి, సుజాత, కృష్ణవేణి, లక్ష్మీబాయి, ఆశాకార్యకర్తలు, పాఠశాల,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్‌టీటీఎఫ్ మండల సర్వసభ్యుల సమావేశం నిర్వహించినట్లు మంగళవారం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకడోగు రమేష్‌బాబు, హాతీరాంనాయక్‌లు మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎహెచ్‌ఆర్‌ఏ, జీవోను విడుదల చేయాలని,ఏజెన్సీ నుండి ఏజెన్సీకు, మైదాన ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, ఎస్‌టీవోలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను అన్ని విడుదల చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బన్సీలాల్, మండల అధ్యక్షులు బి. పూల్ సింగ్, ప్రధాన కార్యదర్శి టి.రాంకిషన్, మండల కార్యవరగ సభ్యులు వెంకట్రావు, సురేష్, మహిళ ఉపాధ్యాక్షులు కె. సరస్వతి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండలంలోని మద్రాస్‌తండా గ్రామపంచాయతీ కార్యదర్శి మంగీలాల్‌కు సమ్మె నోటీసును ఐఎఫ్‌టీయు కొత్తగూడెం జిల్లా నాయకులు జర్పులా సురేందర్ అందజేసినట్లు మంగళవారం తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60ప్రకారం మున్సిపల్ కార్మికులతో పాటు కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దునద చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని పెండిగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని తదితరల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ కార్మికులు బి. మంగమ్మ, జె. లింగ పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి భూముల కౌలు వేలం 1.96లక్షలు

## దేవస్థానం సర్వేయర్ ద్వారా భూముల నిర్దారణ





*దమ్మపేటరూరల్,జులై 4 ప్రభాతవార్త :*

14 వ శతాబ్ధానికి చెందిన రుక్మిణీ సత్యభామా సమేత సంతాన వేణుగోపాలస్వామి దేవాలయ ఆలయ భూములు కౌలు వేలం పాట మొట్టమొదటిసారిగా పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగింది. దేవస్థాన బోర్డు ఎండోమెంట్ అధికారి భీమవరపు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో , ఎండోమెంట్ ఇన్స పెక్టర్ బేల్‌సింగ్ సమక్షంలో ఆలయభూముల కౌలు వేలం పాటలో స్థానిక రైతులు ,స్థానికులు పాల్గొన్నారు. ఇట్టి పాట 10వేలు మొదలుకొని చివరకు లక్ష 96 వేల వద్దకు చేరుకుంది. దీనిని స్థానిక రైతు పండూరి వీరబాబు దక్కించుకోవడం జరిగింది.

**దేవస్థాన భూములు ఎక్కడ :.**

ఆలయ అభివృద్ధికోసం స్థానికులు, ఆలయకమిటీ అహర్నిశలు శ్రమిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ ఆలయానికి ఖాస్రా పహణీలో సర్వేనంబర్ లు 44 నుండి మొదలుకొని 59 వరకు వరుసగా ఉన్నాయని స్థానిక రైతుల వాధన. వీటిని ఇప్పటి వరకు రికార్డుల పరంగా చూసుకొని మురిసిపోవడం తప్ప ఇంతవరకు ఎవరూ కూడా ప్రత్యక్షంగా ఈ భూములను చూసిందీ లేదు. ఇప్పటి వరకు సాగుచేసి ఆలయానికి 10రూపాయల ఆదాయాన్ని సమకూర్చిన దాఖలాలు లేవని కొందరి రైతుల అభిప్రాయం. ఐతే చెరువులో గేదెలను పెట్టి ఒడ్డుపై వాటి కొమ్ములను చూసి బేరం చేసిన చందంగా ఈ దేవాలయ భూముల వేలంపాట తతంగం నడిచింది. వేలంపాటకు వచ్చిన కొందరు స్థానికులు ఎండోమెంట్ అధికారిని ఆలయ భూములు ఎక్కడ ఉన్నాయి....? అని ఎన్ని విదాలుగా ప్రశ్నించినప్పటికీ సమాధానం మాత్రం ఒక్కటే వస్తుంది. ముందు వేలంపాట వేద్దాం, ఆ తదుపరి ప్రత్యేక ఎండోమెంట్ సర్వేయర్ ద్వారా భూముల సర్వేనంబర్ లను బట్టి నిర్ధారణ చేయాల్సి ఉంటుందని సమాదానం ఇచ్చారు. వేలంపాటలో 10 వేల రూపాయలను డిపాజిట్ రూపంలో ముందుగా చెల్లించిన వారికి మాత్రమే ఈ భూములను వేలంపాడుకొనే అవకాశం దక్కింది. అలాగ కేవలం 7మంది రైతులు మాత్రమే ముందుకు వచ్చారు. వారు కూడా అగ్రవర్ణాల వారు కాకుండా మధ్యతరగతికి చెందిన వారే కావడం, అగ్రవర్ణాల వారు ఎందుకు వేలంపాటలో పాల్గొనలేదోనని పలు అనుమానాలకు తావిస్తుంది. వేలంలో పాడిన పాటకు తగిన సొమ్మును కౌలు భూమిని సంబందిత రైతుకు ఆలయకమిటీ వారు అప్పగించిన పిదపనే పాట అమౌంట్ చెల్లించాల్సి ఉందని ఇవో సూర్యప్రకాశరావు తెలిపారు. ఐతే భూములను చూడకుండా, వాటి స్వభావాన్ని తెలుసుకోకుండా, సమస్యల్లో ఉన్న ఆలయభూములను వెలికి తీసే ప్రయత్నం కోసమే ఈ వేలంపాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. అందువల్లకూడా ఎక్కువమంది రైతులు ఈ వేలంలో పాల్గొనకపోయి ఉండవచ్చుననే అనుమానాలు ఆలయకమిటీ వారిని ప్రశ్నిస్తున్నాయి. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు, కార్యదర్శి పసుమర్తి సత్యనారాయణ, సభ్యులు దారా గోపి, పసుమర్తి శ్రీనివాసరావు, భీమవరపు శ్రీనివాసరావు, స్థానికులు అత్యం వెంకటేశ్వరరావు, దారా నాగరాంబాబు,దారా పాపారావు,రైతులు చిన్నశెట్టి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, రొయ్యల సతీష్‌కుమార్,చిన్నశెట్టి చిట్టిబాబు,చామర్తి గోపిశాస్త్రి,దారా ప్రసాద్ (డిపి),కృష్ణంరాజు, చక్రాల మల్లేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

**శివాలయం భూముల కౌలు వేలం 72 వేలు**

స్థానిక అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయభూముల కౌలు వేలం 72వేలకు కృష్ణంరాజు అనేరైతు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటీ ఛైర్మన్ దారా రమేష్ అధ్యక్షతన ఆలయ భూములు కౌలు వేలం మంగళవారం జరిగింది. స్థానిక రైతులు పాల్గొని అట్టిపాటను 72 వేలకు పాడారు. దాదాపుగా12 ఎకరాల మాగాణి భూమిని 72 వేలకే సంవత్సరం మొత్తం కౌలు సాగుకు దక్కించుకోవడం పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌కు కంచుకోట ఉభయ ఖమ్మం జిల్లా

### - రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం-విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటి



*అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:*

ఉభయ ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని దీనికి నిదర్శనం గత ఎన్నికలే చెబుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం అశ్వారావుపేటలోని నాయకులు సుంకవల్లి వీరభద్రం ఇంటివద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో తాటి మాట్లాడారు. భట్టివిక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైన జన గర్జన సభకు అధికార బిఆర్ఎస్ పార్టీ ఎన్ని అవాంతరాలు చేసినా విజయవంతం చేసినందుకు గాను ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ తనిఖీలు చేయని ఆర్‌టిఎ అధికారులు వాహనాలు రానీయకుండా అడ్డుకున్నారని అన్నారు. అదే విధంగా రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆయన అనుచరగనంతో చేరినందుకు స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సోనియాగాంధీ ఒప్పుకోవడంతోనే రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరుచెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. దశాబ్ది ఉత్సవాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనం ఖర్చుచేసి ఎందుకు చేసిందో ఆలోచించుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఇక బిజెపికి మతతత్వ పార్టీగా ముద్రపడిందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడి అంతర్జాతీయ స్థాయిలో సక్సెస్ అయినా కూడా సామాన్య ప్రజానీకంకు ఒరగబెట్టంది ఏమీ లేదన్నారు. కావున ఈ రెండు ప్రభుత్వాలకు ప్రజలు సాగనంపడం ఖాయమన్నారు. ఈ తరుణంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇందులో భాగంగానే మాజీ ఎంపి పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారన్నారు. రాబోయే రోజుల్లో మేమందరం కలిసి కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఉభయ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. గత ఎన్నికలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడ 10కి 10 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తామని జోష్యం చెప్పారు. ఇక టికెట్ ఇచ్చే విషయంలో అధిష్ఠానం నిర్వహించిన సర్వే ప్రకారం టికెట్ కేటాయింపు ఉంటుందని ఎవరికి ఇచ్చిన అందరం కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి అంకత మల్లిఖార్జునరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, రాజులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గా వంగవీటి రంగా జయంతి వేడుకలు



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 4, ప్రభాతవార్త:*

వంగవీటి రంగ యూత్ ఆధ్వర్యంలో మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద వంగవీటి రంగ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి చిత్ర పటానికి పూల మాలలు నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ వంగవీటి రంగ కుల మతాలకు అతీయుతంగా పేద ప్రజల పక్షాన పోరాడుతూ పలు కార్యక్రమాలు చేశారని, నిరుపేద ప్రజలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పగడాల రాంబాబు, జన సేన మండల ఉపాధ్యక్షులు జంగా చంద్రశేఖర్, వంగవీటి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం రోశయ్య జయంతి వేడుక




*అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకను నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పించారు. ముఖ్యమంత్రిగా, మంత్రిగా రాష్ట్రానికి రోశయ్య చేసిన సేవలను, ఆర్యవైశ్య అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, కలకోటి లక్ష్మినారాయణ, భోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, కాకి జగన్నాథం, పొలేపల్లి శ్రీనివాసరావు, చందు, సత్యనాద్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ తండ్రి నర్సయ్య మృతి

*సత్తుపల్లి, జూలై 4, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని కల్పతరువు రోడ్డుకు చెందిన కౌన్సిలర్ దూదిపాళ్ల రాంబాబు తండ్రి నర్సయ్య మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన స్వగృహానికి వెళ్లి నర్సయ్య మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాంబాబుని పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా



మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ ఛైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు అద్దంకి అనీల్, ఆ పార్టీ నాయకులు మలికంటి శ్రీను, నర్సింహారావు, సత్యనారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

**రాంబాబును పరామర్శించిన మువ్వా, డా. మట్టా**

మున్సిపల్ కౌన్సిరల్ దూదిపాల రాంబాబు తండ్రి నర్సయ్య మృతి సమాచారం తెలుసుకున్న డీసీసీబి మాజీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయుకలు మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ నాయకులు కొండూరి సుధాకర్, డాక్టర్ మాట్టా దయానంద్‌లు వేరువేరుగావెళ్లి ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైస్ ఛైర్ పర్సన్ తోట సుజాలారాణి గణేష్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావు తదితరులున్నారు.

# 'ఐక్యత' తో లక్ష్యసాధన



## -పార్టీ విజయమే ప్రధాన ఎజెండా -సమన్వయంతో పనిచేద్దాం..అధికారంలోకి తెద్దాం- విజయాబాయి

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 4

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తెచ్చే క్రమంలో ఐక్యతతో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యసాధనగా సమన్వయంతో కలసి పనిచేద్దామని కాంగ్రెస్‌నాయకురాలు బానోతు విజయాబాయి అన్నారు. కారేపల్లిలో వైఎస్ఎన్ గార్డెన్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల ఖమ్మంలో జరిగిన రాహుల్ గాంధీ జనగర్జన సభలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. రాహుల్ గాంధీ జనగర ్జన సభకు బారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనగర్జన సభకు తరలి రావడం సభ విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులతో సమన్వయంగా ఉంటూ పార్టీ విజయానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఆశీర్వాదం కోసం వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు చెప్పారు. వైరా నియోజకవర్గంలో పిసిసి నిర్ణయం మేరకు వారి సర్వేల కనుగుణంగా పార్టీ ఏ అభ్యర్దిని నిర్ణయించినా హస్తం గుర్తు విజయం కోసం అందరం కలసి పనిచేదా ్దమన్నారు తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సీజన్ ప్రారంబం అయిందని పార్టీ ఉన్నతి కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీనునాయక్, మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మాన్‌సింగ్, హేమ్లానాయక్, మల్లేష్, జర్పల దోని, మంగ్యాలాల్, నాగేశ్వరరావు, లాకావత్ గోపి, అజ్మీర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులకు పాల్పడటం అమానుషం

## గాయపడిన వారిని పరామర్శించిన భట్టి, కోరం

కామేపల్లి,జూలై 4 ప్రభాతవార్త:







పండితాపురం గ్రామంలో సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అనుచరులు కాంగ్రెస్ పార్టీకి చెందిన మేకపోతుల మహేష్‌గౌడ్, బానోత్ రామచంద్రు, బత్తుల నాగరాజులపై హత్యాయత్నానికి పాల్పడడాన్నిసిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ,భద్రాద్రి కొత్తగూడెం జడ్‌పి చైర్మెన్ కోరం కనకయ్యలు తీవ్రంగా ఖండించారు. ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను వారు మంగళవారం పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను కోరారు. భౌతిక దాడులకు పాల్పడటం అమానుషం అన్నారు. అధికారం ఎవడబ్బ సొత్తు కాదు అన్నారు. చట్టం మీద గౌరవంతోనే మా కార్యకర్తలు సహనం పాటిస్తున్నారని తెలిపారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరావు, జిల్లా బిసి సంఘం అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నాయకులు బానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య, తొండల ముత్తయ్య, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు జమ చేయాలని ధర్నా

వైరా,జులై04,ప్రభాతవార్త:



పెన్షనర్స్ అసోసియేషన్ మూడు దశల పోరాటంలో ఖజానా కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సామినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లికార్జునరావు, గోపిచందు, కళ్యాణం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతినెల1వ తారీఖున పెన్షన్‌లు జమ చేయాలని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్యాన్ని అందించాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల డిఏను మంజూరు చేయాలని జులై1వ తారీఖున నియమించాల్సిన పే రివిజన్ కమిటీ నియమించాలని వారు తెలిపారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డివిజన్ ఖజానా కార్యాలయం ఏటివో ప్రసన్నకుమార్, ఎస్‌టివో వేలాద్రికి అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి బాబురావు, జిల్లా ముఖ్య నాయకులు ఏడునూతల రవికుమార్, నెల్లూరి వీరబాబు, తన్నీరు కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాధాకుమారికి నివాళులు అర్పించిన నున్నా

వైరా,జులై04,ప్రభాతవార్త:



ఐద్వా మాజీ వైరా పట్టణ కార్యదర్శి దేవబత్తిని లక్ష్మీతులసి మాతృమూర్తి, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్ధి అమరజీవి శాఖమూరి సీతారామయ్య సతీమణి శాఖమూరి రాధాకుమారి(90) సోమవారం సాయంత్రం మరణించారు. మృతురాలికి ఆరుగురు కుమార్తెలున్నారు. మంగళవారం ఉదయం శాఖమూరి రాధాకుమారి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కళ్యాణ వెంకటేశ్వరరావు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత రాధాకుమారి భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ట్రై సైకిల్ అందజేత

వైరా,జులై04,ప్రభాతవార్త:



వైరా లయన్స్‌క్లబ్ వైరా మండలంలో మున్సిపాలిటీ పరిధిలో వివిధ సేవా కార్యక్రమాలతో పాటుగా వికలాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని, ఇప్పటికే గతంలో పలు సందర్భాల్లో ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్ ఇవ్వడం జరిగిందని లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాపా మురళీక్ష్ణ మాట్లాడుతూ ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్ ఎంతోమందికి ఇచ్చి అండగా ఉండటం జరిగిందని, ఉచితంగా వికలాంగులకు బస్సుపాస్‌లు ఇప్పించడం జరిగిందని అన్నారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తాటిపల్లి కృష్ణకు కాపా మురళీకృష్ణ ధాతృత్వంతో ట్రైసైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, సిహెచ్.నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, కొమిరిశెట్టి శ్రీధర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు కొండా తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ బలోపేతానికి సహకరిద్దాం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 4

రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు పనిచేయాలని కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయాబాయి తెలిపారు. సింగరేణి మండలంలో మంగళవారం కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు, రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పారీ ట అధికారంలోకి రావడానికి సమన్వయంతో పనిచేద్దామని సమాలోచనలు జరిపారు మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అశోక్‌బూబ్, సురేందర్ మణియార్, పోలగాని శ్రీను భాగ్యనగర్‌తండాలో వార్డు సభ్యులు అరుణ, బాబు, మంగ్యాలాల్ తదితరులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యనేతలతో మాట్లాడుతూ కాంగ్రెస్ తరపున పార్టీ అభ్యర్దిగా ఎవర్ని నిర్ణయించినా వారి గెలుపుకోసం ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు.

## సుడిగాలి పర్యటన జరిపిన రామ్మూర్తి నాయక్





కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 4

సింగరేణి మండల పరిధిలోని సూర్యాతండా, మల్లన్నగూడెం, పేరుపల్లి, కారేపల్లితోపాటు పలు గ్రామాలలో మంగళవారం వైరా నియోజకవర్గ టిపిసిసి సబ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలసి వారి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ సమస్యలు తీరుస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో మంచి రోజులు రాబోతున్నాయని త్వరలోనే ఇందిరమ్మ రాజ్యాన్ని చూస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తుందని రేషన్ షాపుల్లో 8 రకాల వస్తువులు అందజేస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, మహిళలకు అందుబాటులో ఉండే విధంగా గ్యాస్ సిలిండర్ ధర రూ. 500లకే అందజేస్తుందన్నారు. ఖమ్మంలో జరిగిన రాహుల్‌గాంధీ సభలో రూ. 4వేల పెన్షన్ సౌకర్యం కల్పింస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చంద్రప్రకాష్ గృహంలో నాయకులు, కార్యకర్తలను కలిసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, బాలు కోటియా, లచ్చు, ఎంపిటిసి లక్ష్మీపార్వతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రావోజితండాలో దాటుడు పండుగ

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 4



సింగరేణి మండలం రావోజి తండాలో మంగ ళవారం మహిళలు, రైతులు, గ్రామస్తులు సీత్లాపండుగ ( దాటుడు పండుగ)ను నిర్వహించారు. ప్రతి ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిఏ ముందు పంటు పండాలని, పశువుల వృద్ధి జరగాలని కోరుతూ పొలాల్లో రైతులు, మహిళలు గ్రామదేవతలకు ప్రత్యేకంగా నైవేద్యం సమర్పిస్తారు. సర్పంచ్ పద్మామోహాన్ ఆధ ్వర ్యంలో మహిళలు సాంప్రదాయ రీతిలో శీత్లా పండుగ

# కెసిఆర్ ప్రభుత్వంతో పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం

### - ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**పెనుబల్లి, జులై 04, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వియం. బంజర్ సప్తపది కళ్యాణ మండపంలో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ గౌతమ్, ఐటిడిఏ పిఓ పోట్రు గౌతమ్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్‌సింగ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు, ఆదివాసీలు అతిథులకు కోలాటాలతో, పూలాభిషేకంతో, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. పోడు పట్టాలను పంపిణీ చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు బంధువై గత 60 ఏళ్ళలో కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులన్నీ నేడు 9 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. ఓట్ల కోసం నేడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోడు భూముల పంపిణీ, రూ. 4 వేల పింఛన్ ఇస్తామని చెబుతున్నారు, గతంలో మీ కాంగ్రెస్ పార్టీగా అధికారంలో ఉన్నది అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో పింఛన్ రూ. 500, రూ. 700 మాత్రమే ఇస్తున్నారన్నారు. కానీ తెలంగాణలో రూ. 2 వేల నుండి రూ. 3 వేలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. వికలాంగులకు చేయూతనివ్వాలని మరో వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కూడా కేసీఆర్‌దేనన్నారు. ఏళ్ళ తరబడిన పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ హక్కు పత్రాలు అందిస్తూ, గిరిజన కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని, ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా అర్ధరహితమైన మాటలు మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అభివృద్ధి పనులను మాటలతో కాకుండా లెక్కల రూపంలో ప్రతి గ్రామంలో కరపత్రం ద్వారా వివరించిన ఘనత కూడా బీఆర్ఎస్‌దే అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని, స్కాంలకు నిలయం కాంగ్రెస్ అని అలాంటిది క్రమశిక్షణ కలిగిన పార్టీపై బురద చల్లటం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి ఆలయ చైర్మన్, తహాశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

***-1196 మంది గిరిజనులకు భూ హక్కు పట్టాలు పంపిణీ -ఈ వానాకాలం నుండి వీరికి రైతు బంధు అమలు***

### పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి, జూలై 4, ప్రభాతవార్త:**

అడవి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని, దీనిలో భాగంగా దశాబ్దాలుగా గిరిజనులు చదును చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో మంగళవారం గిరిజనుల పోడు భూములకు ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్, భద్రాచలం ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్, జిల్లా ఫారెస్టు అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర పోడు భూములకు పట్టాలు పంపిణీ చేశారు. సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు, చెరుకుపల్లి, కాకర్లపల్లి, రేగళ్లపాడు, రు ద్రాక్షిల్లి గ్రామాలకు చెందిన 1196 మంది గిరిజన రైతులకు 1649 ఎకరాలకు పోడు పట్టాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గిరిజనులు పోడు కొట్టుకొని వ్యవసాయం చేసుకుంటూ ఎన్నో పోలీసు కేసులు నమోదై ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డలను గుర్తించి 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13వ తేదీకి ముందు వరకు సాగు చేసుకుంటున్న వారిని అర్హులుగా గుర్తించి ప్రభుత్వం వారికి పోడుకు పట్టా హక్కులు కల్పిస్తూ గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పధకాలు అమలు చేసిందని, గిరిజనులకు ప్రత్యేక ప్రాధానతనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోడు సాగు చేసుకుంటున్న అర్హులైన 1 లక్షా 51 వేల 146 మంది పోడు రైతులకు పట్టాలు అందించడం జరిగిందని అన్నారు. అర్హులైనటువంటి వారు ఈ పోడు భూములకు పట్టాలు పొందిన గిరిజన రైతులకు ఈ వానాకాలం నుండే రైతు బంధు అ ందిచండం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బంజారాలు, ఆదివాసీల ఆత్మ గౌరవాన్ని సమున్నతంగా చాటే విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రూ. 50 కోట్లతో సంతు సేవాలాల్ బంజారా భవనం, కొమరం భీం ఆదివాసీ భవనం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజనుల పండుగలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని, రూ. 350 కోట్లు ఖర్చు చేసి మేడారంలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయలేనటువంటి పనులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 ఏళ్లలోనే ఎన్నో సంక్షేమ పధకాలు చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్, భద్రాచలం ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్, జిల్లా ఫారెస్టు అధికారి సిద్దాంత్ విక్రమ్ సింగ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములపై కల్పించిన హక్కులను సధ్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో వివిధ రకాల పంటలు సాగు చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, సత్తుపల్లి ఎఫ్‌డిఓ మంజుల, తహసీల్దార్ శ్రీనివాసరావు, కల్లూరు ఏసీపి బొజ్జా రామానుజం, ఎఫ్‌డిఓ మంజుల, రేంజర్ వెంకటేశ్వర్లు, ఎంపిడీఓ సీహెచ్. సుభాషిణి, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బుగ్గపాడు, చెరుకుపల్లి, కాకర్లపల్లి, రేగళ్లపాడు, రు ద్రాక్షిల్లి సర్పంచ్‌లు కారం జయేందర్‌రావు, ఇర్ప లలిత, కంచర్ల రమాదేవి, వడ్డంగి విజయ్, పూసి చిలకమ్మ, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎ. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి,, అనీల్, రఘు, విజయ నిర్మల, తదితరులతోపాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా



**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రఘునాథబంజర్ గ్రామానికి చెందిన కుక్క చిన్న నాగభూషణం కుమారుడు ఇటీవల మృతిచందగా వారి కుటుంబాన్ని మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుక్క రానా, కర్నాటి రామకృష్ణారెడ్డి, కుక్క సాంబయ్య, దొడ్డా శ్రీనివాసరావు, దారా రంగా, ఎండి. కమల్‌పాషా, యనుముల రాము, ఆళ్ళకుంట నర్సింహారావు, షేక్ రఫి, నల్లగట్ల పుల్లయ్య, శీలం నర్సిరెడ్డి, మరీదు సైదులు, పోతురాజు రాము, సత్యంబాబు, రావుల తిరుపతి, కుక్క లాలు, పార్శ తిరుపతిరావు, బండి రామారావు, కర్నాటి వెంకటరెడ్డి, బండి నాగరాజు, భట్టు బాలకృష్ణ, కుక్క బాలాజీ, రావుల రాంబాబు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్లమీద పడుతున్న చెట్లను తొలగించండి

## చెట్ల ప్రదేశాన్ని పరిశీలించి కలెక్టర్, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూలై 4, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని జవహర్‌నగర్; విరాట్‌నగర్, వెంగళరావునగర్, గాంధీ నగర్ ప్రాంతాలలో వారు నివశిస్తున్నటువంటి ఇండ్లకు అనుకొని ఉన్న రిజర్వ్ ఫారెస్టు ఏరియాలో గల జామాయిల్ చెట్లు చాలా ఎత్తుగా ఎదిగి ప్రమాదకరంగా మారాయని, గాలిదుమ్మలు, వర్షాల కారణంగా ఏ సమయంలో ఇళ్లపై పడతాయోనని ప్రజలు భయాందోళనలో నివశిస్తున్నారని, ఈ చెట్లను ఎత్తు తక్కువుగా ఉండే విధంగా చూడాలని, పైన తెలిపిన ప్రాంతాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్, భద్రాచలం ఐటిడిఏ పీవో పోట్రు గౌతమ్, డిఎఫ్ఓ సిద్దార్ధ విక్రమ్ సింగ్‌ల, కల్లూరు ఏసీపి బొజ్జా రామానుజం, ఎఫ్‌డిఓ మంజుల, రేంజర్ వెంకటేశ్వర్లు లతో సందర్శించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ దృష్టికి తీసుకెళ్లిట్లు ఎమ్మెల్యే సండ్ర తెలుపగా, సానుకూలంగా స్పందించిన అధికారులు పరిశీలించి అటవీశాఖ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సండ్రకు హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎ. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి,, అనీల్, రఘు తదితరులున్నారు.

## షాదీఖానా నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త**

కల్లూరులోని షాదీఖానా నిర్మాణ స్థలం వివాదాస్పదంగా మారటంతో స్థల వివాదం ఉన్నతాధికారుల పరిధిలోకి వెళ్ళింది. గత కొన్ని రోజులుగా ఎవరికి ఎలాంటి ఆధరాలు ఉన్నవి లిఖిత పూర్వకంగా ఉన్న రికార్డులను ఖమ్మం ఉన్నతాధికారులు తెప్పించుకుని పరిశీలించిన రికార్డుల కీలక సమచారం మేరకు కల్లూరులోని ముస్లిం మైనార్టి కమిటీవారు మరో వైపు ఫారెస్ట్ శాఖ వారు మరోవైపు ముఖ్యమైన ప్రజాప్రతినిధి సమాచారాన్ని అధికారులు దృష్టిలో ఉంచగా అట్టి స్థలాన్ని గత కొన్ని రోజులుగా రాత్రి పగలు అటవీశాఖ సిబ్బంది గట్టిగా ఉన్నారు. మా స్థలాన్ని మేము కాపాడుకుంటాం అంటూ వివాదాస్పదంగా మారటంతో జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్ధ విక్రం, ఆర్డిఓ సూర్యనారాయణ, తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, తల్లాడ అటవీ రేంజర్ అధికారి అరవింద్, ఫారెస్ట్ డివిజనల్ అధికారిణి మంజుల, డిఆర్ఓ నాగమణి, సిబ్బంది బీమా ఆజ్మలాతో పాటు ముస్లిం మైనార్టి కమిటి సైదాలి, ఇమామ్, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, షేక్ కమ్లి పాల్గొనగా ఇరువురి సమాచారం తీసుకుని ఈ స్థలం షాదీఖానాకు అప్పగించండి, ఫారెస్ట్‌కు వేరే స్థలాన్ని అప్పగిస్తాను, ఈ స్థలంలో షాదీఖానా నిర్మాణానికి అడ్డుపడవద్దని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వారికి వేరే స్థలాన్ని కేటాయించాలని ఆర్డిఓకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఫారెస్ట్ ముస్లిం మైనార్టిల మధ్య కొనసాగుతున్న వివాదం నేటితో సద్దుమణిగింది. దీంతో ముస్లిం మైనార్టి కమిటీ వారు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కామేపల్లిలో ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల 14వ, సామాజిక తనిఖీ ప్రజా వేదికను బుధవారం కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఏపివో అద్దంకి శ్రీరాణి మంగళవారం తెలిపారు.1 డిసెంబర్ 2019 నుండి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం జూన్ 19 నుండి జూలై 4 వరకునిర్వహించిన తనిఖీ నివేదికను ప్రజా వేదికలో సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కార్మికులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

భవన, ఇతర నిర్మాణ కార్మికులు కార్మిక సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో కామేపల్లి రైతువేదికలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి కోరారు. పెయింటింగ్, తాపీ మేస్త్రీల కోర్సుల కు నాల్గవ రోజు హాజరైన వారికి యూనిఫాం, స్టేషనరీని పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రెండవ బ్యాచ్ ఈనెల 18 నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అట్టి శిక్షణకు హాజరు కాగోరు వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరములకు 9440242942, 9676129769లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎన్ఏసి ఏడి వెంకటరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ యోధుడు అల్లూరి జయంతి వేడుకలు



*చింతపల్లి, 4జులై, ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలో మన్యం విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు మంగళవారం బజరంగ్‌ధళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవం నా జన్మహక్కు అంటూ తెలుగు గడ్డపై గర్జించిన విప్లవజ్యోతి మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్‌కుమార్, అభినవ్ ,కడారి సతీష్, కుకూడపు రామకృష్ణ, వనం శేఖర్, గొడుగు శ్రీను, వెంకటరమణ, శ్రీశైలం, కోటేష్, రామకృష్ణ, నరేష్, నల్లవెల్లి సైదులు, శ్రీనాథ, చక్రం, రాజు, వినోద్, ఆరెకంటి శ్రీశైలం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

కోనారావు పేట మండలంలోని నాలుగు గ్రామ పంచాయితిలకు నూతన భవనాల నిర్మాణాం కోరకు నిధులను జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మంజురు ఉత్తర్వులను సర్పంచులకు అందజేశారు. నూతన భవనాల నిర్మాణం కోసం 20లక్షల మంజూరు ఉత్తర్వులను సర్పంచులకు జడ్పి క్యాంప్ కార్యలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ మాట్లాడుతూ కోనారావుపేట మండలంలోని మామిడిపల్లి, శివంగలపల్లి, మల్కపేట, ఏగ్లాస్‌పూర్ గ్రామపంచాయితలకు నూతన భవనాల నిర్మణం ఉత్తర్వులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో 16 గ్రామపంచాయితలకు సోంత భవానలు ఉన్నాయని అన్నారు.

## సంఘాల బలోపేతానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలి




*ప్రభాతవార్త, సూర్యాపేట*

కార్మిక చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, అట్టి ప్రయత్నాలను తిప్పికొట్టి సంఘాల బలోపేతానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రాంతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాటా్లడారు. ఎఐటియుసి సాధించిన 42 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేస్తుండగా సీఎం కెసిఆర్ దానిని సమర్థిస్తున్నాడని విమర్శించారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఆర్‌టిసి సమన్వయ కమిటీల గుర్తింపు రద్దు చేసి ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకుంటే ఎన్నికల కొరకు హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చిందరి గుర్తు చేశారు. సింగరేణి కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను నిర్వీర్యం చేసి కార్మికుల పొట్ట కొట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పోరేట్ సంస్థలు అదానీ, అంబానీ సంస్థల బాగు కోసం కార్మిక చట్టాలను సవరణలు చేయడంతో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐటియుసి పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చామల అశోక్‌కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, బోర వెంకటేశ్వర్లు, నిమ్మల ప్రభాకర్, ధీకొండ శ్రీనివాస్, గాలి కృష్ణ, పెంద్ర కృష్ణ, రమేష్, తాళ్ల సైదులు, హరి, ఎడెల్లి శ్రీకాంత్, జానయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అధికారులు



*చిట్యాల రూరల్, జూలై 4 ప్రభాతవార్త*

మండలంలోని పేరేపల్లి గ్రామంలోని పేరేపల్లి సమగ్ర వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల క్షేత్రాన్ని మంగళవారం తెలంగాణ, ఎపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధకశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో చేపడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు, నిర్వహణ, మార్కెటింగ్ విధానాలను ఆ వ్యవసాయ క్షేత్రం సీఈవో రూపని రమేష్‌తో పాటు రైతులను వారు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో పంటల దిగుబడికి చేపడుతున్న చర్యలను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని, సబ్సిడీలను గురించి వారు తెలుసుకున్నారు. వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ ప్రొఫెసర్ డాక్టర్ మధుబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి, ఇస్తా సొసైటీ ప్రతినిధి తనుశ్రీ, కర్ణాటక వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ వెల్లంకిమేట్ శైలజ, తెలంగాణ, తమిళనాడు, ఎపీ శాఖ అధికారులు డాక్టర్ సుకన్య, మీనాక్షి సుందరరాజన్, డాక్టర్ దీపక్ డానియల్, వినయ్ మిల్లర్, రైతులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోదుడు అని అన్నారు. పోరాటం ప్రజలందరికి స్ఫూర్తి నిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాడిన నాటి గోల్లకుర్మల అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.




## పార్టు టైమ్ స్వీపర్‌ల నిరాహారదీక్ష



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిద ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరసన నిరాహారదీక్ష మంగళవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన నిరాహారదీక్షకు వివిద వర్గాల ప్రజలు మద్దతుతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్. ఇమాంఖాదర్, నాయకులు కొండా బిక్షం, అంజయ్య, బాల్య, నర్సింహరావు, గోవర్ధన్‌చారీ, బి. రాములు, సుఖ్యా, బాలయ్య, శ్రీను, బాబు, వీరయ్య, యాదగిరి, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

## సొంత నిధులతో మట్టిరోడ్డు నిర్మించిన ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

పొలాలకు వెళ్ళే రహదారి సౌకర్యం సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాయగూడెం గ్రామ రైతుల అభ్యర్దన మేరకు ఎ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి తన సొంత నిధులు రూ. 5లక్షలు వ్యయంతో మట్టి రోడ్డును నిర్మించారు. రైతులు తమ సమస్యను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ద్వారా కందాళ ఉపేందరరెడ్డికి విన్నవిం చుకున్నారు. దీంతో స్పందించిన కందాళతన సొంత నిధులు రూ. 5లక్షలు వెచ్చించి రైతులకు అవసరమైన మట్టిరోడ్డు పనులను పూర్తి చేయించారు. ఎన్నో ఏళ్ళుగా పొలాలకు వెళ్ళే రహదారి సరిగాలేక అనేక ఇబ్బందులు పడుతున్న తాము అడిగిన వెంటనే తన సొంత నిధులతో మట్టిరోడ్డు ఏర్పాటు చేయించిన శాసనసభ్యుడు ఉపేందరరెడ్డికి రాయగూడెం గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన మట్టిరోడ్డును మంగళవారం ఉన్నం బ్రహ్మయ్య, వైస్‌ఎంపిపి పతానపు నాగయ్య, మండల కాంగ్రేస్ నాయకుడు షేక్. హుస్సేన్, చెరువుమాధారం ఇరిగేషన్ లిఫ్ట్ మాజీ చైర్మన్ రోషయ్య, గ్రామ నాయకులు గణేష్, ప్రేమ్‌కుమార్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత రద్దు

*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంతను బుధవారం రద్దుచేస్తున్నట్లు ఎంపివో గొడుగు వెంకట సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు మంగళవారం తెలిపారు. పోలీసు శాఖ సూచన మేరకు గ్రామంలోనెలకొన్న పరిస్థితులు, 144 సెక్షన్ విధింపు దృష్ట్యా సంతను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అమ్మకం దారులు, కొనుగోలు దారులు, ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు. ఈ మేరకు ప్రచారం కూడా కొమ్మినేపల్లి పంచాయతీతోపాటు మండల వ్యాప్తంగా నిర్వహించిన్నట్లు తెలిపారు.

# భద్రాద్రి రామయ్య సేవలను తెలిపి బుకింగ్ చేసుకునేందుకు నూతన వెబ్‌సైట్ రూపకల్పన

**-వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి**

**-దేవస్థానం అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్న భద్రాద్రి రామయ్య భక్తులు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారికి జరుగు నిత్యకైంకర్యాలు, సేవలు, పూజలకు సంబంధించి నూతనంగా రూపకల్పన చేయబడిన ఆన్‌లైన్ సర్వీసులను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మంగళవారం ఉదయం ప్రారంభించారు. భద్రాచలం దేవస్థానంకు సంబంధించిన అన్ని పూజలు సేవలకు ఒక ప్రత్యేకమైన వెబ్‌సైట్‌ను ఐటీ శాఖ ద్వారా తయారు చేసి ఆన్‌లైన్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని, వివిధ ప్రదేశాలలోని భక్తులు భద్రాద్రిటెంపుల్.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో స్వామి వారికి జరుగు సేవలను పొందుపరచడం జరిగిందని, కావున ఈ అవకాశాన్ని భద్రాద్రి రామయ్య భక్తులందరూ వినియోగించుకోవాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవి తెలియజేశారు. ఈ ఆన్‌లైన్ సర్వీసులను వెబ్‌సైట్‌లో పొందుపరచగానే ఎస్.రామకృష్ణారావు అనే వ్యక్తి ఆగష్టు 19,2023వ తేదీన శ్రీస్వామి వారి వెండి రథసేవలో పాల్గొనేందుకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా రూ.1,116 చెల్లించి మొదటి టిక్కెట్ బుక్కింగ్ చేసుకున్నట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు. దీంతో రామయ్య సేవలు తెలుసుకునేందుకు గాను, బుక్కింగ్ చేసుకునేందుకు సులభతరం అయ్యిందని పలువురు భక్తులు సోషల్ మీడియా ద్వారా దేవస్థాన అధికారులకు, సిబ్బందికి, ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# గోదావరి యువకుడు గల్లంతు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం సీతా రాం పురం గ్రామస మీపంలో గోదా వరి నదిలో స్నేహి తులతో కలిసి స్నానానికి వెళ్ళి ఒక యువ కుడు గల్లంతైన సం ఘటన మంగళవారం జరిగింది. మండల పరిధి లోని రామారావుపేట గ్రామానికి చెందిన కంగాల సాగర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఐదుగురు స్నేహితులతో కలిసి సీతా రాంపురం సమీపంలో ఉన్న గోదా వరి నదిలో స్నానానికి అని వెళ్ళారు. గోదావరి నదిలో దిగి స్నానం చేస్తున్న క్రమంలో నదిలో లోతును అం చనా వేయలేక కంగాల సాగర్ అనే యువకుడు గోదా వరి నదిలో మునిగిపోయాడు. ఎంత సేప టికి సాగర్ పైకి రాకపోవడంతో అతని స్నేహి తులు ఆందోళన చెంది సమాచా రాన్ని స్థానికు లకు, కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు అందించారు. సమాచారం తెలుసు కున్న దుమ్ముగూడెం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి స్థానిక జాలర్లు, ఫైర్ సిబ్బంది పోలీసు సిబ్బందితో సాగర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# తప్పుదోవ పట్టిన బాలల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

**- ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, జూలై 4 - ప్రభాతవార్త:**
తప్పుదోవ పట్టిన బాలల భవిష్యత్తును తీర్చిదిద్ది భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడికి వెళ్లకుండా పనులు చేస్తున్న బాలలను గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని, వివిధ కారణాల వల్ల దారి తప్పిన వారిని సక్రమ మార్గంలో నడిపించకపోతే పెద్దయ్యాక సమాజానికి శత్రువులుగా తయారవుతారని అటువంటి వారి పట్ల ఆదరణ చూపి సక్రమమార్గంలో నడిపిస్తే మంచివాళ్లుగా తయారై సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇలాంటి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. రెస్క్యూలో గుర్తించిన బాలలకు భావిజీవితాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. బాలలు పనిచేస్తున్న హాట్‌స్పాట్స్ గుర్తించాలని, యజమానులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని, గుర్తించిన హాట్‌స్పాట్స్‌పై నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఆపరేషన్ ముష్కాన్‌లో గుర్తించిన చిన్నారులు ఎక్కడి నుంచి వస్తున్నారన్న కారణాలను విశ్లేషించాలని చెప్పారు. రెవెన్యూ, పోలీస్ సహకారంతో ఇటుక బట్టీలు తనిఖీ చేసి ధృవీకరణ నివేదికలు అందజేయాలని కార్మిక అధికారులను ఆదేశించారు. ఆపరేసన్ ముష్కాన్, స్మైల్‌లో గుర్తించిన బాలలకు సంక్షేమ వసతి గృహాల్లో రిజర్వేషన్లు ప్రకారం విద్యాభ్యాసానికి సీట్లు కేటాయించాలని అన్నారు. అన్ని శృాఖల అధికారులు సమన్వయంతో ఏ శాఖ రోల్ ఆ శాఖ పోషించాలని అన్నారు. అనంతరం ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో సబిత, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జిల్లా వైద్యాధికారి శిరీష, మైనార్టీ సంక్షేమాదికారి సంజీవరావు, కార్మికశాఖాధికారి షర్ఫుద్దీన్, బాలల సంరక్షణ అధికారిణి హరికుమారి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో మూడు నెలలే కీలకం

**- రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**

**- 14.67 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**- వర్షాల వల్ల ఉత్పత్తి కుంటుపడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి**

**- ఓసీల్లో నీటిని తొలగించేందుకు భారీ పంపులు వాడండి**

**- రవాణాకు ఇబ్బంది లేకుండా హాల్ రోడ్ల నిర్వహణ చేయండి**

**- ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండి శ్రీధర్ దిశా నిర్ధేశం**




**ఇల్లెందు/కొత్తగూడెం, ప్రభాతవార్త :**
సింగరేణిలో ఈ ఆర్థిఖ సంవత్సరంలో నిర్ధేశించుకున్న 75 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటూ ఈ మూడు నెలలు అతి కీలకమని సింగరేణి సీఎండి ఎన్.శ్రీధర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లలోని సింగరేణి భవన్‌లో అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో ఉపరితల గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు ఇప్పటి నుంచే చేపట్టాలని అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు. మూలు నెలల్లో రోజుకు 2 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది చరిత్రలో ఎన్నడూ లేనంతగా భారీ వర్షాలు కురియడంతో రెండో త్రైమాసికంలో అతి తక్కువ బొగ్గు ఉత్పత్తి జరిగిందని, ఈ ఏడాది జూలైలో కొంత వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఉత్పత్తి సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినప్పటికీ ఓపెన్ కాస్ట్ గనుల్లో నీటి నిల్వ వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే భారీ పంపనులను గనుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు తోడిపోయాలని వివరించారు. వర్షాల వల్ల ఓసీల్లో రవాణాకు ఆటంకం లేకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్ట పరుస్తూ నిర్వహించాలని సీఎండి సూచించారు. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిపై వర్షాల ప్రభావం ఉండదని, ఎక్కువ ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నుంచి రోజుకు సగటున 7 వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన ఆదేశించారు. పలు ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన ఓవర్ బర్డెన్ కాంట్రాక్టులను ఇప్పటికే పూర్తి చేశామని, ఏరియాలో జనరల్ మేనేజర్లు నిర్ధేశిత లక్ష్యాల మేరకు ఓవర్ బర్డెన్‌ను తొలగించేందుకు ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించాలన్నారు. రానున్న వర్షాకాలంలో రోజుకు సగటున కనీసం 14.67 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలని స్పష్టం చేశారు. జూలై నెలలో రోజువారీగా వివిధ ఏరియాల్లో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలను ఆయన నిర్ధేశించారు. కొత్తగూడెం ఏరియాకు రోజుకు 41 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, మణుగూరు ఏరియాలో 40 వేల టన్నులు, రామగుండం-2 ఏరియాకు 24 వేల టన్నులు, శ్రీరాంపూర్ ఏరియాకు 19 వేల టన్నులు, రామగుండం-3 ఏరియాకు 14,500 టన్నులు, బెల్లంపల్లి ఏరియాకు 14 వేల టన్నులు, మందమర్రి కి 12 వేల టన్నులు, రామగుం డం-1కు 11,500 టన్నులు భూపాలపల్లి 10 వేల టన్నులు, ఇల్లెందు ఏరియాకు 9 వేల టన్నులు సాధించాలని ఆయన నిర్ధేశించారు. మొదటి త్రైమాసికంలో లక్ష్యాలు సాధించిన సింగరేణి

ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికం లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు సింగరేణి సంస్థ తాను నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించిందని సీఎండి తెలిపారు. ఈ కాలానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 167 లక్షల టన్నులకు గాను అధిగమించి 171 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 102 శాతంతో ముందంజలో ఉందన్నారు. బొగ్గు రవాణా లక్ష్యం 166 లక్షల టన్నులకు గాను 180 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి 9 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యం 117.6 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 118.3 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి ముందంజలో ఉన్నామని తెలిపారు. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే మొదటి త్రైమాసికంలో బొగ్గు ఉత్పత్తిలో 1.09 శాతం వృద్ధిని, బొగ్గు రవాణాలో 4.47 శాతం వృద్ధిని, ఓవర్ బర్డెన్ తొలగింపులో 8.91 శాతం వృద్ధిని సింగరేణి సంస్థ నమోదు చేసిందన్నారు. ఇదే ఒరవడితో ఈ ఏడాది కూడా నిర్ధేశిత లక్ష్యాలు సాధిస్తూ ముందుకు పోవాలని వార్షిక ఉత్పత్తి లక్ష్యం 750 లక్షల టన్నులను అధిగమించాలని సంస్థ సీఎం శ్రీధర్ కోరారు. సమావేశంలో డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) ఎన్.బలరాం, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు) జి.వెంకటేశ్వరరెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డిఎస్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కె.సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ పీపీపీ జక్కం రమేష్, జనరల్ మేనేజర్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పోరేట్ నుంచి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాలు సద్వినియోగం చేసుకోండి

**-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా పట్టాలు పంపిణీ**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
ప్రభుత్వం అందించిన పోడు భూముల పట్టాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోడు రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే పర్యటించి పోడు రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో సుమారు 2500ల ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన చేతులమీదుగా రైతులకు అందించారు. తొలుత మండలంలోని నర్సాపురం, నడికుడి, ఆర్లగూడెం, పెద్దకమలాపురం, కొత్తూరు, దబ్బనూతుల, అంజిపాక, చిన్ననల్లబెల్లి, చింతగుప్ప, పైడిగూడెం, గౌరవరం, పర్ణశాల గ్రామపంచాయతీలలో ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఏవో నవీన్‌కుమార్, పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.